


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 27-01-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 118 పేజీలు : 8 వెల : 1 రూపాయి



# జై హింద్

■ త్రివిధ దళాల గౌరవ వందనం

■ ప్రత్యేక అతిథి దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసో

దిల్లీ: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారతీయులందరికీ రిపబ్లిక్ డే శుభాకాంక్షలు. జై హింద్ అని మోదీ ట్వీట్ చేశారు. రాజ్‌పథ్‌లోని అమర జవాను జ్యోతి వద్ద నివాళులర్పించారు. నేటి వేడుకలకు దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసో తరువాయి 2లో..

# ఏపీలో గణనీయమైన అభివృద్ధి



## సులభతర వాణిజ్యంలో అగ్రస్థానం

## పోలవరం పూర్తి చేసి గ్రావిటీ ద్వారా నీరు అందిస్తాం

## గణతంత్ర దినోత్సవ ప్రసంగంలో గవర్నర్

విజయవాడ : ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఏపీ ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తోందని గవర్నర్ నరసింహన్ అన్నారు. విజయవాడలోని మున్సిపల్ మైదానంలో జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం గవర్నర్ ప్రసంగించారు. రాష్ట్ర ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర విభజన కష్టాలను ప్రభుత్వం సమర్థంగా ఎదుర్కొంటోందని వివరించారు. సాంకేతికతను జోడించి ఉత్పాదకతను పెంచుతోందని పేర్కొన్నారు.

సులభతర వాణిజ్యంలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉంది. ఏపీలో పెట్టుబడులపై అనేక కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయి. రాష్ట్రంలో మహానగరాలను సుందరనగరాలుగా తీర్చిదిద్దుతున్నాం. ప్రతి గ్రామానికి సీసీ రహదారులు నిర్మించుకున్నాం. విద్యుత్తు కొరత ఉన్న రాష్ట్రాన్ని మిగులు రాష్ట్రంగా చేశాం. వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్తు అందిస్తున్నాం. ఏపీ ఫైబర్ నెట్ ద్వారా ప్రతి ఇంటికి హైస్పీడ్ ఇంటర్నెట్ సదుపాయం అందిస్తున్నాం. ఎన్టీఆర్ వైద్య సేవ కార్యక్రమం ద్వారా ఉచిత వైద్య సేవలు అందిస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఎల్ఈడీ విధి దీపాలు ఏర్పాటు చేశాం. గ్రామీణ ప్రాంతాల్లో సురక్షిత తాగునీటి కోసం వాటర్ గ్రిడ్ పథకం తీసుకొచ్చాం.

అమరావతి రాజధాని నిర్మాణం వేగంగా జరుగుతోంది. రియల్‌టైం గవర్నెన్స్ ద్వారా పాలనను సరళతరం చేశాం. నాలుగున్నరేళ్లలో గణనీయమైన అభివృద్ధి జరిగింది. రాయలసీమను ఉద్యానహబ్‌గా మారుస్తున్నాం.. పోలవరం నిర్మాణాన్ని ప్రభుత్వం నిత్యం సమీక్షిస్తోంది. పోలవరం ప్రాజెక్టును త్వరలోనే పూర్తి చేసి గ్రావిటీ ద్వారా నీరు అందిస్తాం.

ముఖ్యమంత్రి యువనేస్తం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ద్వారా తరువాయి 2లో..

### శరవేగంగా ప్రగతిపథాన

# స్మార్ట్‌సిటీ

- అభివృద్ధి పథంలో సుస్థిర వృద్ధి
- మహిళా సాధికారత సాధనే ధ్యేయం
- ఆహూతులను అలరించిన శకటాల ప్రదర్శన
- గౌరవ వందనాన్ని స్వీకరించిన కలెక్టర్ భాస్కర్

విశాఖపట్నం: 70వ గణతంత్ర వేడుకలు విశాఖలో ఘనంగా జరిగాయి. జిల్లా కలక్టర్ కె.భాస్కర్ ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. నగరంలోని పోలీస్ బేరక్సు స్టేడియంలో జరిగిన ఈ వేడుకలు ఆధ్యంతం చూపరు లను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో తొలుత సిటీ ఆర్మడు రిజర్వు పోలీస్ నేతృత్వంలో నిర్వహించిన పోలీస్, హోమ్ గార్డ్స్ మరియు ఎన్.సి.సి. విద్యార్థులు నిర్వహించిన పెరేడ్‌ను తిలకించి గౌరవ వందనాన్ని జిల్లా కలక్టర్ కాటమనేని భాస్కర్ స్వీక రించారు. త్రివర్ణ పతాకానికి శాల్యూట్ చేసిన అనంతరం జిల్లాలో జరుగుచున్న అభివృద్ధి కార్యక్ర మాలపై కలెక్టర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10.71% సుస్థిర వృద్ధి రేటుతో జిల్లా, 11.51% వృద్ధి రేటుతో పరిశ్రమల రంగం అభి వృద్ధి పథంలో నడుస్తున్నాయన్నారు. గత నాలుగు న్నరేళ్లలో 2.16 లక్షల రైతులకు రూ.497 కోట్ల పంట రుణాలు మాఫీ చేయ డం జరిగిందన్నారు. రూ.66.81 కోట్ల రాయితీ పై 2,484 సోలార్ తరువాయి 7లో..





హైదరాబాద్: రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడిచే శక్తుల నుంచి రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి అందరం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఏపీ

# రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం

## ప్రజలకు ప్రతిపక్షనేత జగన్ శుభాకాంక్షలు

ప్రతిపక్షనేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశ ప్రజలకు, ప్రపంవ్యాప్తంగా ఉన్న భారతీయులకు ఆయన 70వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ పత్రికా ప్రకటనను విడుదల చేశారు.

ప్రపంచంలోనే అత్యున్నతమైన, అత్యుత్తమైన రాజ్యాంగం అమలులోకి వచ్చి 69 సంవత్సరాలు అయిందని, ప్రతి పౌరుడికీ ప్రజాస్వామ్యబద్ధంగా రాజ్యాంగం ప్రసాదించిన హక్కులే మన ప్రజాస్వామ్య సౌధాన్ని కాపాడుతున్నాయని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

# 112 మందికి పద్మ పురస్కారాలు

దిల్లీ: ప్రతిష్ఠాత్మకమైన పద్మ పురస్కారాల కోసం ఈసారి ఎంతో మంది పోటీ పడ్డారు. ఏకంగా 50వేల నామినేషన్లు దాఖలయ్యాయి. 2014లో పద్మ పురస్కారాలకు 2,200 నామినేషన్లు దాఖలు కాగా, తాజాగా 50వేల దరఖాస్తులు రావడం గమనార్హం. వేలాది నామినేషన్లను జల్లెడ పట్టి ప్రభుత్వం 112 మందిని పురస్కారాలకు ఎంపిక చేసింది. సమాజంలోని అన్ని వర్గాలు, అన్ని విభాగాల నుంచి విజేతలను ఎంచుకున్నట్లు ప్రభుత్వ అధికారి ఒకరు తెలిపారు. ప్రజల కోసం నిస్వార్థ సేవ చేసిన వారికి ప్రాధాన్యం ఇచ్చారని, ఈసారి తరువాయి 2లో..

# కేసీఆర్ పాలనలో ప్రగతి పథంలో రాష్ట్రం

## గణతంత్ర దినోత్సవ ప్రసంగంలో గవర్నర్

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాలుగున్నరేళ్లలోనే అద్భుత ప్రగతి సాధించిందని గవర్నర్ నరసింహన్ కితాబిచ్చారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం ఆయన్ ప్రసంగించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతిపథంలో పయనిస్తోందని కొనియాడారు. రాష్ట్రంలో రూ.40 వేల కోట్ల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. వృద్ధాప్య పింఛన్ల వయోపరిమితిని 57 ఏళ్లకు తగ్గించారని.. ఫించన్లను రెండింతలు చేయబోతున్నారని చెప్పారు.

కోటి 25 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. మిషన్ కాకతీయ పథకం కారణంగా వేలాది చెరువులు నీటితో కళకళలాడుతున్నాయి. పాలమూరు-రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టుల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి. డిండి ప్రాజెక్టు నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. సస్యశ్యామల తెలంగాణ ఆకృతి దాల్చేవిధంగా ప్రభుత్వం కృషి చేస్తుంది. తెలంగాణకు బహుళ ప్రయోజనాలను చేకూర్చే పథకం మిషన్ కాకతీయ. రాష్ట్రంలో భూగర్భ జలాలు పెరిగాయి.

రాష్ట్రంలో వ్యవసాయోత్పత్తి గణనీయంగా పెరిగింది. దేశంలో 24 గంటలు విద్యుత్తు సరఫరా చేస్తున్న ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ. రైతుబంధు పథకం జాతీయ అజెండాలో భాగమైంది. ఈ పథకం ఐరాస ప్రశంసలు పొందింది. అనేక రాష్ట్రాలు తెలంగాణ మార్గాన్ని అనుసరిస్తున్నాయి. రైతుబంధు, రైతుబీమా పథకాలతో తెలంగాణ దేశానికే నమూనాగా నిలిచింది అని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

### తెలంగాణ వ్యాప్తంగా గణతంత్ర వేడుకలు

70వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని తరువాయి 2లో..

### ఈవీఎంల వినియోగాన్ని

# వ్యతిరేకించండి

■ హ్యాకింగ్‌కు 100% అవకాశం

■ తెదేపా పార్లమెంటరీ పార్టీ సమావేశంలో సీఎం చంద్రబాబు



అమరావతి: ఈవీఎంలలో వంద శాతం హ్యాకింగ్‌కు అవకాశం ఉందని ముఖ్యమంత్రి, తెదేపా అధినేత చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఈవీఎంల వినియోగాన్ని వ్యతిరేకించాలని ఎంపీలతో జరిగిన సమావేశంలో నిర్ణయించారు. రాష్ట్రానికి ఈ నాలుగున్నరేళ్లలో తీవ్ర అన్యాయం జరిగిందని, విభజన చట్టంలోని ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని కేంద్రంపై విరుచుకుపడ్డారు. వెనుకబడిన 7 జిల్లాలకు ఇవ్వాల్సిన నిధులను నిలిపివేశారని, నీతి ఆయోగ్ చెప్పిన ఇవ్వడం లేదని మండిపడ్డారు. ఈ మేరకు ఉండవల్లి ప్రజావేదికలో చంద్రబాబు అధ్యక్షతన తెదేపా పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ఎంపీలకు సీఎం దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు పాల్గొన్నారు.

ఈవీఎంలపై అనేక పార్టీల్లో వ్యతిరేకత ఉందని చంద్రబాబు అన్నారు. ఎన్నికల కమిషన్ ఒక రిఫరీ మాత్రమేనని వ్యాఖ్యానించారు. వీవీప్యాట్ రశీదులు వంద శాతం లెక్కించేలా ఒత్తిడి చేయాలని లేదా బ్యాలెట్ విధానానికి వెళ్లాలి అని అన్నారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పెట్టకుండా పూర్తి బడ్జెట్ పెట్టేలా కేంద్రం ప్రయత్నిస్తోందని చంద్రబాబు అన్నారు. ఓటాన్ అకౌంట్ కోసం ఒత్తిడి చేయాలని ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. ఈవీఎంలపై కూడా కేంద్రం తరువాయి 2లో..



# అంబరాన్ని అంటిన గవరపాలెం గౌరీ పరమేశ్వరుల సంబరం

## దర్శించుకున్న ప్రముఖులు





అనకాపల్లి : పట్టణంలో గవరపాలెం గౌరీ పరమేశ్వరుల మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. జనసేన పార్టీ అనకాపల్లి నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం, రాష్ట్ర విద్యాశాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు మాజీ మంత్రులు కొణతాల రామకృష్ణ, దాడి వీరభద్రరావు అనకాపల్లి శాసన సభ్యులు పీలా గోవిందసత్యనారాయణ, విజయనగరం శాసన సభ్యురాలు మీసాల గీత, ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు అనకాపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త గుడివాడ అమర్‌నాథ్, ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, డాక్టర్ సత్యవతి విష్ణుమూర్తి, బుద్ధ నాగజగదీష్, మళ్ల సురేంద్ర, డిఎస్పీ ప్రసాద్, దాడి రత్నాకర్, తదితరులు గౌరీపరమేశ్వరుల్ని దర్శించుకున్నారు.

వీరికి ఆలయ మర్యాదలతో ఉత్సవ కమిటీ చైర్మన్ సంతోషి అప్పారావు నాయుడు, కొణతాల మురళీ తదితరులు స్వాగతం పలికారు. మేళతాళలతో తోడ్కుని వెళ్లి పూజలు చేయించారు. ప్రసాదాలు అందజేసారు. అమ్మవారి చిత్ర పటాన్ని బహుకరించారు. ఈసందర్భంగా ఆలయానికి భక్తులు పొటెత్తారు. మద్యాహ్నం 3 గంటల నుండి, అమ్మవారిని పురవీధుల్లో ఊరేగించారు. ఉత్సవంసందర్భగా గవరపాలెం ప్రాంతం సందడిగా కనిపించింది. చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి బందువుల ఇళ్లకు వస్తున్న వాహనాలతో రోడ్లన్నీ సందడిగా మారాయి.

**గౌరీ పరమేశ్వరుల ఉత్సవంలో పలు సేవా కార్యక్రమాలు** : గౌరీ పరమేశ్వరుల ఉత్సవానికి విచ్చేసిన భక్తుల సౌకర్యార్ధం జనసేన పార్టీ నియోజవర్గ నాయకులు కొణతాల సీతారాం ఆద్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా ప్రధాన జంక్షన్‌లో త్రాగునీరు, మజ్జిగ పంపిణీ చేసారు.దానితో పాటుగా భక్తులకు ఉచిత రీతిన పులిహోరా ప్రసాదం అందజేసారు. అలాగే ఉత్సవానికి విచ్చేసిన భక్తులకు సీతారాం ఆద్వర్యంలో పలు చోట్ల భారీ స్టేజీ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు.

## భీమిలీ నాల్గవవార్డులో 'నిన్ను నమ్మం బాబు' కార్యక్రమం



భీమునిపట్నం : భీమిలి నియోజవర్గం జీవీఎంసీ నాలుగో వార్డ్ సాయిరామ్ కాలనీ మరియు డైవర్స్ కాలనీలో నాలుగవ వార్డ్ అధ్యక్షులు బొట్ట అప్పల రాజు ఆధ్వర్యంలో నిన్ను నమ్మం బాబు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమా ని.విజయనిర్మల మాట్లాడుతూ గత ఎన్నికల్లో డ్వాక్రా రుణాలు పూర్తిగా మాఫీ చేస్తామని హామీ ఇచ్చినటువంటి చంద్రబాబు డ్వాక్రా రుణాలు చేయడం మానేసి పసుపు కుంకం అని డ్వాక్రా మహిళలు మోసం చేయడానికి మరో మార్పు ఉన్నట్టు కనిపిస్తుంది అని అన్నారు నిన్న డ్వాక్రా మహిళలు అందరినీ ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్ లోకి పిలిచి పదివేల రూపాయలు మరియు స్మార్ట్ ఫోన్ ఇస్తానని సభ నిర్వహించి ఎవరికి కూడా ఎటువంటి డబ్బులు గానీ స్మార్ట్ఫోన్ గానీ ఇవ్వకుండ సభ అనంతరం ముగించి ఎవరి దారిన వారు వెళ్లడం మరోసారి మోసం చేయడం గానీ కనిపిస్తుందని అన్నారు ఈ కార్యక్రమానికి నాలుగో వార్డ్ సీనియర్ నాయకులు గేదె రోసి రెడ్డి. బీసీ సెల్ సీనియర్ నాయకులు జగదీశ్వర రావు. బూత్ కన్వీనర్లు ఇంచార్జ్ రాజ్ కుమార్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జీరు సుజాత. రెడ్డి,జి.లక్ష్మి, కృపారావు ఎస్ కనకరాజు పాల్గొ న్నారు.



**గ్రేటర్ విశాఖ 15వవార్డు దక్షిణ నియోజకవర్గంలో డైమండ్ పార్కు అభివృద్ధికి దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో 15వవార్డు అధ్యక్షులు అల్లూరి సత్యనారాయణరెడ్డి, లక్ష్మీశివప్రసాద్, కోటేశ్వరరావు, శంకరరావు, సింహాచలం, బాపూ ఆనంద్, టీడీపీ నాయకులు, జివియంసి అధికారులు, వాకర్లు తదితరులు పాల్గొన్నారు.**

## ఘనంగా 70వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు

### - పలు ప్రభుత్వ కార్యాలయాల్లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



చోడవరం : చోడవరం మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం జరిపిన గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మువ్వన్నెల జెండాను ఎం.పి.డి.ఒ. జి.వి.చిట్టిరాజు ఎగురవేసారు. అలాగే తహశీల్దారు కార్యాలయంలో తహ శీల్దారు బి.రవికుమార్ జెండా ఎగురవేసారు. అనంతరం వందేమాతరం గీతాలాపనతో ప్రారంభించిన సమావేశంలో ఎం.పి.డి.ఒ మాట్లాడుతూ దేశ ఔన్నత్యానికి ప్రతీకగా నిలిచిన మువ్వన్నెల జెండాను భారతీయ పౌరులందరూ గౌరవించాలన్నారు. సంపూర్ణ స్వాతంత్ర్యం సిద్దించిన వేళ దేశ జెండాను గౌరవిస్తూ చేసే కార్యక్రమం ఎంతో ముదావహ మన్నారు. సర్కిల్ పోలీస్ కార్యాలయంలో సి.ఐ. వై.శ్రీనివాసరావు, పలు ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల్లో గణతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎం.పి.డి.ఒ. కార్యాలయంలో జరిపిన వేడుకల్లో ఎం.పి.పి గూనూరు కొండతల్లి సత్యనారాయణ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో 70వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం : శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ ఎస్.జె.మాధవి జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయక కార్యనిర్వహణాధికారి రాంబాబు, ఎస్.సూర్యకుమారి, ఉపకార్యనిర్వాహక ఇంజనీరు సిహెచ్‌వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

## జన్నవరంలో 'నిన్ను నమ్మం బాబూ'



చోడవరం : మండలంలోని జన్నవరం గ్రామంలో శనివారం వైసీపి ఆధ్వర్యంలో నిర్వహించిన " నిన్ను నమ్మం బాబూ " కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈ కార్యక్రమంలో ధర్మశ్రీ మాట్లాడుతూ ఎన్నికల ముందు బూటకపు మాటలను వినే ఓటర్లు లేరన్నారు. అధికార పార్టీ కల్లబొల్లి కబుర్లులో ఎంత యధార్ధముందనేది ప్రజలే తెలుసుకోవాలన్నారు. దివంగత సి.ఎం. రాజశేఖరరెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రుణ మాఫీ చేసి, ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. రుణమాఫీ మంత్రంతో గెలిచిన టి.డి.పి సి.ఎం. చంద్రబాబు డ్వాక్రా మహిళలను, రైతాంగాన్ని నిలువునా ముంచారన్నారు. దఫదఫాలుగా ప్రభుత్వం వేసిన మాఫీ సొమ్ము వడ్డీలకే చాలని పరిస్ధితుల్లో వాణిజ్య బ్యాంకులు ప్రజల ఆస్థిపై కూడా కన్నేసారని తెలియజేసారు. ఎన్నికల ముందు రాష్ట్రానికి ప్రత్యేక హెూదా గుర్తొచ్చిందా అని ప్రశ్నించారు. చెరకు రైతుల సమస్యలపై కనీసం పెదవి విప్పని సి.ఎం. రైతాంగానికి చేసిన మేలు ఎమిటన్నారు. ఈ కార్యక్రమంలో పల్లా నర్సింగరావు, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాపా హోంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### - డిసిపి ఎం.రవీంద్రనాథ్‌బాబు



విశాఖపట్నం : సూర్యాభాగ్ దరి పోలీస్ రిజర్వ్ బ్యారెక్స్ క్వార్టర్స్‌లో గల పబ్లిక్ & పోలీస్ అసోసియేషన్ ఫర్ స్ట్రీట్ చిల్డ్రన్ పాపాహోం ప్రాంగణంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించినాము. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (లా & ఆర్డర్) ఎం.రవీంద్రనాథ్ బాబా హాజరయి నారు. మొట్టమొదట మహాత్మాగాంధీ, మదర్ థెరిస్సా విగ్రహాలకు పూలమాలలు వేసి నారు. తదుపరి గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవవందనం సమర్పించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఉద్దేశించి ప్రసంగిస్తూ భారతదేశ ఔన్నత్యానికి ప్రతీకగా గణతంత్ర దినోత్సవం నిలిచిందన్నారు. ఆనాటిమహానీయుల త్యాగఫలమే గణతంత్ర దినోత్సవానికి కారణమని తెలిపారు. ప్రతి ఒక్కరు నాటి త్యాగధనులను స్మరించుకుంటూ వారిని ఆదర్శంగా తీసుకొని చక్కని దేశభక్తి కలిగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ప్రతీ ఒక్కరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పాపాహోం బాలలకు, బాలికలకు కార్యవర్గ సభ్యుల చేతులమీదుగా మిఠాయిలనందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు పి.సత్యనారాయణ, సంస్థ కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు, కోశాధికారి వి.వి.వెంకటరత్నం, పాపాహోం కార్యవర్గసభ్యులు డి.సూర్యప్రకాశరావు, ఆర్.సి.జైన్, వి. రాజ్యలక్ష్మి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, పాపాహోం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## జైహింద్

ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. రాజ్‌పథ్‌లో జరుగుతున్న గణతంత్ర వేడుకల వద్ద మోదీ స్వయంగా అతిథులను ఆహ్వానించారు. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ జెండా వందనం చేశారు. రిపబ్లిక్ డేను పురస్కరించుకుని భారత సైన్యాధిపతి బిపిన్ రావత్, నావికాదళం ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు. రాజ్‌పథ్‌లో గణతంత్ర దినోత్సవ పరేడ్ జరిగింది. త్రివిధ దళాలు రాష్ట్రపతికి గౌరవ వందనం సమర్పించాయి.

### విశిష్ట రాజనీతిజ్ఞుడు ప్రణబ్ ముఖర్జీ

మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీతో పాటు భూపేన్ హజారికా, నానాజీ దేశ్‌ముఖ్‌లకు భారతరత్న పురస్కారం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ స్పందించారు. వారి సేవలను ఆయన కొనియాడారు. వారి దేశానికి ఎంతో సేవ అందించారని పేర్కొన్నారు.

ప్రణబ్ ముఖర్జీ తన కాలపు విశిష్ట రాజనీతిజ్ఞుడు అని ప్రధాని మోడీ అన్నారు. ప్రణబ్ భారత రాజకీయాలపై తనదైన ముద్ర వేశారని చెప్పారు. దశాబ్దాల పాటు దేశం కోసం నిస్వార్థంగా పని చేశారని చెప్పారు. దేశ అభివృద్ధిలో ఆయన తనదైన ముద్ర వేశారని పేర్కొన్నారు. ఇలాంటి ప్రణబ్‌కు భారతరత్న హర్షించదగ్గ విషయమని చెప్పారు. భూపేన్ హజారిగా పాటలు అన్ని తరాల వారిని అలరించాయని ప్రధాని నరేంద్ర మోడీ కొనియాడారు. న్యాయం, సామరస్యం, సోదర సందేశాన్ని అవి అందించాయని చెప్పారు. భారతదేశ సంగీతాన్ని ప్రపంచానికి తెలియజెప్పిన గొప్పవ్యక్తి అన్నారు. అలాంటి భూపేన్ హజారికాకు భారతరత్న ఇవ్వడం సంతోషించదగ్గ విషయమని చెప్పారు.

నానాజీ దేశ్‌ముఖ్ గ్రామీణాభివృద్ధికి ఎంతో కృషి చేశారని ప్రధాని మోడి కొనియాడారు. గ్రామాల సాధికారత కోసం కృషి చేశారన్నారు. ఆయన భారతరత్న పురస్కారం అన్నివిధాలా అర్హులు అని పేర్కొన్నారు. అలాగే పద్మ అవార్డు గ్రహీతలకు కూడా శుభాకాంక్షలు తెలిపారు. కాగా, మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి భారతరత్న పురస్కారాన్ని కేంద్రం ప్రకటించింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశానికి అత్యున్నత సేవలందించినందుకుగాను ఈ ఏడాది ముగ్గురిని ఈ అత్యున్నత పురస్కారానికి ఎంపిక చేసింది. నానాజీ దేశ్‌ముఖ్, భూపెన్ హజారికాలకు మరణానంతరం భారతరత్న పురస్కారాలను ప్రకటించింది.

రాజకీయాల్లో, ప్రభుత్వ రంగంలో అనేక విధాలుగా సేవలందించిన ప్రణబ్‌కు మేధావిగా, సంక్షోభ పరిష్కర్తగా మంచి పేరుంది. 2012 నుంచి 2017 వరకు భారత రాష్ట్రపతిగా ఆయన సేవలను కొనియాడటంతో పాటు రక్షణ మంత్రిగా, ఆర్థికమంత్రిగా రాజకీయాల్లో తనదైన ముద్రను వేసిన వ్యక్తిగా ఆయన సేవలను గుర్తించి భారతరత్న పురస్కారానికి ప్రణబ్‌ను కేంద్రం ఎంపిక చేసింది. సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో కీలక పదవులు చేపట్టిన ప్రణబ్ ఆర్థిక మంత్రిగా పని చేశారు. అలాగే అయిదేళ్ల పాటు పాటు రాష్ట్రపతిగా సేవలు అందించారు. ఆ పదవికి వన్నె తెచ్చారు. రాష్ట్రపతి అంటే కేవలం రబ్బరు స్టాంపు కాదని నిరూపించారు. ప్రభుత్వానికి అవసరమైన సూచనలు చేస్తూ దేశం తరపున గళం విన్పిస్తూ తన ప్రత్యేకత చాటుకున్నారు. అలాంటి ప్రణబ్‌కు భారతరత్న ప్రకటించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

## ఏపీలో గణనీయమైన అభివృద్ధి

మరిన్ని ఉపాధి అవకాశాలు సృష్టిస్తున్నాం. నిరుద్యోగులకు భృతి ఇస్తున్నాం. క్రీడలను ప్రోత్సహించేలా ఎన్టీఆర్ క్రీడావికాసంను ఏర్పాటు చేశాం. ఫించన్లను రెండింతలు చేశాం. కాపులకు 5 శాతం రిజర్వేషన్లు ఇవ్వనున్నాం. అవినీతి రహిత సమాజ స్థాపనకు కృషి చేస్తున్నాం అని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

## *112 మందికి పద్మ పురస్కారాలు*

పురస్కారాలు ప్రజా పురస్కారాలని అన్నారు. ప్రతి నామినేషన్‌ను మెరిట్ ఆధారంగా జాబితా చేశారని, పలు రౌండ్లు వాటిని నాణ్యంగా పరిశీలించి, నిపుణులను సంప్రదించి పురస్కారాల కోసం విజేతలను ఎంపిక చేశారని, ఇది ఎంపికైన వారి జాబితా ద్వారానే తెలుస్తోందని ప్రభుత్వ అధికారి వెల్లడించారు. చరిత్రలో ఎన్నడూ లేనంతగా ఈసారి పద్మ పురస్కారాలకు 9 రాష్ట్రాల నుంచి 12 మంది రైతులను, 11 రాష్ట్రాల నుంచి 14 మంది వైద్యులను, 9 మంది క్రీడాకారులు, 9 మంది రచయితలు, 28 మంది కళాకారులు, జర్నలిస్టులు ఉన్నట్లు తెలిపారు. దేశంలోని అత్యుత్తమ పౌర పురస్కారమైన భారత రత్న ఈసారి మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, భారతీయ జనసంఘ్ నేత నానాజీ దేశ్‌ముఖ్, గాయకుడు భూపేన్ హజారికాలకు దక్కింది.

## ఈవీఎంల వినియోగాన్ని వ్యతిరేకించండి

స్పందించడం లేదన్నారు. 9 నవరత్న కంపెనీలను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. గుజరాత్ లాభం కోసం ఓఎన్‌జీసీని నష్టాల్లోకి నెట్టారని ఆరోపించారు. పారిశ్రామికవేత్తలను నష్టాల్లోకి నెడుతున్నారని, బ్యాంకులను దివాలా తీయిస్తున్నారని దుయ్యబట్టారు. భవిష్యత్‌లో అభివృద్ధి చెందాలన్నా వీల్లేని దుస్థితి తెస్తున్నారని, దేశంలో భయోత్పాతం సృష్టిస్తున్నారంటూ కేంద్రంపై విరుచుకుపడ్డారు.

నీతి ఆయోగ్ చెప్పినా ఇవ్వరా?

వెనుకబడిన జిల్లాలకు రూ.24,350 కోట్లు ఇవ్వాలని కోరామని, నాలుగున్నరేళ్లలో రూ.1050 కోట్లు మాత్రమే ఇచ్చి ఊరుకున్నారని కేంద్రంపై చంద్రబాబు మండిపడ్డారు. రూ.350 కోట్లు వెనక్కి తీసుకుని ఏడాది అవుతున్నా నేటికీ తిరిగి ఇవ్వలేదన్నారు. దానికి స్పష్టమైన కారణం లేదని చెప్పారు. 7 జిల్లాలకు రెండేళ్లలో రూ.700 కోట్లు నిలిపివేశారని, ఆ మొత్తాన్ని ఇవ్వాలని నీతి ఆయోగ్ చెప్పినా ఇవ్వట్లేదన్నారు. అదే తెలంగాణలో ఎన్నికల నేపథ్యంలో 9 జిల్లాలకు రూ.450 కోట్లు ఇచ్చారని చెప్పారు.

ఈ నాలుగున్నరేళ్లలో పోలవరం ప్రాజెక్ట్‌పై రూ.10,449 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. ఈ ప్రాజెక్ట్‌కు కేంద్రం ఇంకా రూ.3,722 కోట్లు రీయింబర్స్ చేయాల్సి ఉందని చెప్పారు. నాలుగు నెలలుగా పోలవరానికి బిల్లులు చెల్లించడంలేదని, రూ.57940 కోట్లకు డీపీఆర్-2 పంపితే కేంద్రంలో స్పందన లేదని విమర్శించారతు. విజయవాడ, గుంటూరు డ్రెయినేజీకి ఇస్తామన్న నిధులు, రాజధానికి ఇస్తామన్న మరో రూ.1000 కోట్ల నిధులకు అతీగతీ లేదని విమర్శించారు.

## కేసీఆర్ పాలనలో ప్రగతి పథంలో రాష్ట్రం

అసెంబ్లీ వద్ద వేడుకలు వైభవంగా జరిగాయి. ముందుగా మండలి వద్ద శాసనసభ ఛైర్మన్ స్వామిగౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మండలి భవనంపై సభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు స్వామిగౌడ్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి పోలీసుల గౌరవవందనం స్వీకరించారు.


తెలంగాణ భవన్‌లో గణతంత్ర దినోత్సవాలు ఘనంగా జరిగాయి. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె.తారకరామారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో హోం శాఖ మంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్యేలు ఇంద్రకరణ్‌రెడ్డి, పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ సంతోష్, జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. కార్యనిర్వాహక అధ్యక్షుడి హోదాలో కేటీఆర్ తొలిసారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

రామోజీ ఫిల్మ్‌సిటీలో..

రామోజీ ఫిల్మ్‌సిటీలో 70వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. రామోజీ గ్రూపు సంస్థల ఛైర్మన్ రామోజీరావు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జెండా వందనం చేశారు. ఈ వేడుకల్లో ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



# బాలల సీతారాంకు జిల్లా అవార్డు



విశాఖపట్నం: చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారాంకు విశాఖపట్నం జిల్లా అధికార యంత్రాంగం రిపబ్లిక్ డే పురస్కారం శనివారం అందజేశారు. పోలీసు బ్యారక్స్‌లో జిల్లా యంత్రాంగం నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకల్లో జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్, నగర పోలీసు కమిషనర్ మహేష్ చంద్ర లడ్డా చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు.

అనంతరం గొండు సీతారాం మాట్లాడుతూ విశాఖ జిల్లాతో పాటు తనతో పాటు మొత్తం రాష్ట్రంలో తమ ఫోరం సభ్యులు, బాలల హక్కులు, వారి సంక్షేమానికి విశేష కృషి చేస్తున్నం దుకు గాను, జిల్లా అధికారుల మన్ననలు ఎపుడూ అందుకుం టూనే ఉన్నామన్నారు. జిల్లా అధికారుల ప్రశంసలతో పాటు, బాలలు వారి తల్లిదండ్రుల మనసుల్లో చెరగని ముద్ర వేసుకుంటున్న తాము స్ఫూర్తితో బాలల కోసం శ్రమిస్తామన్నారు. తనకు ఈ అవార్డు రావడం వెనక మొత్తం రాష్ట్రం బాలల ఆశీర్వచనాలున్నాయని, ఫోరం సభ్యుల తోడ్పాటు ఉందన్నారు. వారందరితో పాటు పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధుల అండదండలు జివిఎంసి కమిషనర్‌తోపాటు ఉన్నతాధికారులు, జివిఎంసి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్య వర్గ సభ్యులు సహాయ సహకారాలు ఉన్నాయ న్నారు. వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# భవిష్యత్తు అంతా భావిభారత పౌరులదే

## నర్సీపట్నంలో ఘనంగా 70వ గణతంత్ర దినోత్సవం





నర్సీపట్నం: 70 ఏళ్ల గణతంత్ర దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందని ఆర్డీవో విశ్వేశ్వరరావు, ఏఎస్.పి అరిఫ్ ఆఫీజ్, మండల పరిషత్ అధ్యక్షురాలు రమణమ్మ, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ హెచ్.వి.దొర, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ సుధా శారద అన్నారు. త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి ఘనంగా గౌరవ వందనాన్ని చెల్లించారు. 1950 జనవరి 26వ తేదీన భారతదేశ అక్షరాస్యత శాతం 12 నుంచి 20 శాతం ఉన్న నేపథ్యంలో ప్రజాస్వామ్యం సాధ్యపడుతుందా... అని అందరికీ అనుమానం వచ్చింది అన్నారు. ప్రస్తుతం గణనీయంగా పెరిగిన అక్షరాస్యత శాతం, అందుబాటులోకి వచ్చిన టెక్నాలజీ వలన, భవిష్యత్తు అంతా భావి భారత పౌరులదేనని పేర్కొన్నారు. యువత సన్మార్గంలో నడవడం ద్వారా నవనిర్మాణ భారతదేశాన్ని నవీన సుందరంగా నిర్మించుకోవచ్చని తెలియజేశారు. ఆయా శాఖ అధికారులు తమ తమ కార్యాలయాలను పాఠశాలల్లోనూ మున్సిపల్ కార్యాలయంలోని గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# జయహో బీసీ సదస్సు జయప్రదం చేయాలి




విశాఖపట్నం : తెలుగుదేశం అధికార ప్రతినిధి సనపల పాండురంగారావు ఆధ్వర్యంలో శనివారం బిర్లా కూడలి వద్ద ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద రాజమండ్రిలో నేడు నిర్వహించనున్న జయహో బీసీ సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సనపల పాండు రంగారావు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభు త్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబునాయుడు నిరంతరం పాటు పడుతున్నారు. ఈ కార్యక్రమంలో సనపల పాండురంగారావు, పేడాడ సత్యనారాయణ, మూల రాము, తమ్మినేని దాలి నాయుడు, నంబాళ్ళ సత్య నారాయణ, బత్తుల శ్రీనివాస చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిని తొలగించండి.. నీతినిజాయితీలను గెలిపించండి

## ఘనంగా గణతంత్ర వేడుకలు

### రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు



విశాఖపట్నం: స్థానిక 37 వార్డ్ పరిధి లో గల రంజిఏస్టేట్ గ్రామంలో రంజీ అభ్యుదయ సేవ సంఘం అద్వర్యంలో 70వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి .ఈ కార్యక్రమము నకు 37వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మరియు రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు .ఈ కార్యక్రమంలో ముందుగా నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు . అనంతరం గ్రామ సంఘం భవనం వద్ద ఏర్పాటు చేసిన భారత జాతీయ పతాకాన్ని ఎగరవేసి పిల్లలకు ,పెద్దలకు స్వీట్లు పంచిపెట్టారు .ఈ సందర్భంగా గంకల అప్పారావు మాట్లాడుతూ నేడు రాజ్యాంగ బద్దంగా స్వతంత్రం వచ్చిన శుభదినం అని మన పెద్దలు ఎందరో మహానుభావులు ప్రాణాలు త్యాగం చేసి బ్రిటిష్ వాళ్ళ కబంధ హస్తాలనుండి మనదేశాన్ని విడిపించి దేశానికీ స్వతంత్రం తెస్తే నేడు మన ప్రధాని హిందుత్వం అజెండాతో నియంతృత్వ రాజ్యాగంలోని ఏ కోణాన్ని ఆ పరిధిలోని వ్యవస్థలను బ్రష్టుపట్టిస్తూ వ్యవస్థలను కూలదోస్తున్న పరిస్థితులకు దేశప్రజలు ఆందోళనకు గురి అవుతున్నారు అని ఈ లౌకిక వ్యతిరేక ,ప్రజావ్యతిరేక ,ప్రజాస్వామ్య వ్యతిరేక ప్రభుత్వానికి వ్యతిరేకం గా వారికి మద్దతు పలుకుతున్న జగన్ ,కేసిర్ లకు ప్రజలు రాబోయే ఎన్నికలలో బుద్ధి చెప్పాలని అలాగే రాష్ట్రములో అవినీతి లేని ప్రభుత్వాన్ని నడిపిస్తున్న ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు .ఈ కార్యక్రమం లో బీసీ సెల్ కార్యదర్శి యాదిగిరి విజయ, రంజీ అభ్యుదయ సేవ సంఘం సభ్యులు బి. అప్పారావు , పి. వెంకట్రావు ,మహిళలు , తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ,పిల్లలు వృద్దులు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



*విజయవాడలో గల వైస్సార్సీపీ రాష్ట్ర కార్యాలయంలో బీసీ అధ్యయన కమిటీ ఛైర్పర్సన్ మాజీ శాసన సభ్యులు జాంగా కృష్ణ మూర్తి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి హాజరైన విశాఖ యువజన అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ ఉత్తరాంధ్ర తూర్పుకాపుల సమస్యలను వాటి పరిష్కార మార్గాలను అలాగే తూర్పుకాపుల సర్వతోముఖ అభివృద్ధికి చేపట్టాల్సిన సంస్కరణలు వివరిస్తూ ఉత్తరాంధ్ర తూర్పు కాపుల ప్రతినిధిగా వినతిపత్రాన్ని జాంగా కృష్ణ మూర్తి గారికి అందజేశారు ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర బీసీ కోఆర్డినేటర్ పక్కి దివాకర్, విశాఖ జిల్లా బీసీ అధ్యక్షులు కోటాని రాము, ఎద్దురాజుల నాగేశ్వరావు, గోవింద్ తదితరులు బీసీ అధ్యయన కమిటీ సమావేశంలో పాల్గొన్నారు.*

# భీమిలి పుర వీధుల్లో 170 అడుగుల త్రివర్ణ పతాకం



భీమునిపట్నం: వై.యస్. ఆర్.సి. పి. యువజన విభాగం అధ్యక్షుడు భింగి హరికిరణ్ రెడ్డి ,వై.యస్. ఆర్.విద్యార్థి విభాగం రాష్ట కార్యదర్శి ఆర్.ప్రభాకర్ నాయుడు, విద్యార్థి విభాగం భీమిలి ఇన్చార్జ్ కొయ్య రామకృష్ణ ఆద్వర్యంలో భీమిలి లో గవర్నమెంట్ జూనియర్ కాలేజీ నుంచి భీమిలి పురవీధుల్లో సుమారు 170 అడుగుల త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శించారు ఈ కార్యక్రమం లో వై.యస్. ఆర్.సి. పి భీమిలి సమన్వయకర్త అక్రమని విజయనిర్మల, భీమిలి జోన్ కమిషనర్ పి.దుర్గాప్రసాద్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# జగన్ సీఎం కాగానే సంక్షేమ ఫలాలు అందిస్తారు

- నాకు ఎమ్మెల్యేగా అవకాశమిచ్చి చూడండి
- మీ సమస్యలన్నీ తప్పక తీరుస్తా
- తూర్పు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త శ్రీనివాస్ వంశీకృష్ణ



ఆరిలోవ: శనివారం ఆరిలోవ జెఎన్ఎన్ ఆర్‌యుఎం యార్డ్ బృందావనం కాలనీ లో రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమంలో భాగంగా గడప గడపకూ నవరత్నాలు కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త శ్రీనివాస్ వంశీకృష్ణ పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు స్వయంగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ , నవరత్నాలుతో కూడిన కరపత్రాలును అందజేశారు. ముఖ్యంగా స్థానిక మహిళలు తీవ్ర నీటి ఎద్దడితో పూర్తిగా కుళాయిలపై ఆధారపడటం వలన అనేక ఇబ్బందులకు గురిఅవుతున్నామని , ఎక్కువ సమయం నీటి కోసం నిరీక్షించవలసి వస్తోందని అన్నారు. వంశి మాట్లాడుతూ వైస్సార్సీపీ అధికారంలోకి వస్తే సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి అమలు అవుతాయని ఒక అవకాశం ఎమ్మెల్యేగా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కెల్లా సత్యనారాయణ, మందారెడ్డి, సాగారిక, రాజు, రాధా, బేబీ, కామేష్, భాస్కర్, రాము, నాయుడు, రామారావు, పొలారావు, పాపారావు, జ్యోతి ప్రకాష్, లక్మి, అన్నపూర్ణ, కొండమ్మ, కల, మోహన్, అర్జున్, సుబ్బారావు, శ్రీను, వెంకట్ తదితరులు పాల్గొన్నారు...

## ఉత్తర నియోజకవర్గ కార్యాలయం వద్ద

# గణతంత్ర దినోత్సవం వేడుకలు

### కె.కె.రాజు ఆధ్వర్యంలో..



విశాఖపట్నం : శనివారం వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గం కార్యాలయం వద్ద ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో కిరణ్ రాజు, రాయుడు. శ్రీను, పి.మధు లత నాయుడు, రేయి వెంకట రమణ, బర్కత్ ఆలి, బాకీ శ్యామ్ కుమార్ రెడ్డి, పామొటి బాబ్జీ, సేనాపతి అప్పారావు, జి.వి. రమణి, కె.వి. బాబా, కట్టుమురి సతీష్, పైడి రమణ, డి. శ్రీనివాస్, కె.పి. రత్నాకర్, ఎన్.రవి కుమార్, జి.వి.రమణా రెడ్డి, శ్రీదేవి వర్మ, షేఖ్ బాబ్జీ, కె.చిన్నా, నంభాళ్ళా ఈశ్వర రావు, సాడు పద్మా రెడ్డి, వై సిద్దార్థ రాజు, కె.సూర్య, బి.గోవింద్, యస్.ఎ.స్వామి, కె.సుకుమార్, పద్మ శేఖర్, రాంబాబు, రాష్ట్ర,సిటీ, పార్లమెంట్, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

# భీమిలిలో ఘనంగా గణతంత్ర వేడుకలు



భీమునిపట్నం: భీమిలి, తగరపువలసలలో గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక జోనల్ కార్యాలయంలో జోనల్ కమీషనర్ పి.దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు .ముందుగా మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రోడ్డుకు ఇరువైపులా వ్యాపారం చేస్తున్న చిరువ్యాపారులకు జివిఎంసి గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ చిరు వ్యాపారులు పర్యావరణానికి ఇబ్బంది కలగకుండా తమ వ్యాపారాలు చేసుకోవాలని కోరారు. ఎమ్డీఓ కార్యాలయంలో ఎం.పి.పి యరబాల కృష్ణవేణి, జెండాను ఎగురవేసారు.

ఇందులో విస్తరణాధికారి కుమార్, ఎం.ఇ.ఓ.కె.ఎ. బాలామణి, అనీల్ ప్రసాద్‌లు పాల్గొన్నారు. ఎమ్మార్వో కార్యాలయంలో తహశీల్దార్ పి.వి.ఎల్.ఎన్. గంగాధరావు జెండాను ఎగురవేసారు. అనంతరం బెస్ట్ వర్కర్స్‌కు ప్రోత్సాహలు అందజేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసిల్దార్ త్రినాధ్ ఆర్ ఐ లు వెంకటేష్, రామకృష్ణ తదీతరులు పాల్గొన్నారు.

**రఘు విద్యాసంస్థలో..**

భీమిలి మండలం దాకమర్రి రఘు విద్యా సంస్థలో గణతంత్రదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో బాలికలు, బాలురు ఎన్.సి.సి వారు పెరేడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రఘు విద్యా సంస్థల చైర్మన్ రఘు కలిదిండి, వైస్ చైర్మన్ రాహుల్ వర్మలు మాట్లాడుతూ యాజమాన్యం సమకూర్చిన మౌళిక సదుపాయాలను విద్యార్థులు సద్వినియాగ పర్చుకోవాలని, నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కామేశ్వరరావు, సత్యనారాయణ, తధీతరులు పాల్గొన్నారు.


**టిడిపి కార్యాలయంలో..**

టీడీపీ డివిజన్ అధ్యక్షుడు గంటా నూకరాజు అధ్యక్షత భీమిలి నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ సి.హెచ్.విజయ్ బాబు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు గంటా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం రావడం కోసం అసువులు బాసిన స్వాతంత్ర్య సమరయోధులను, అదేవిధముగా స్వాతంత్ర్యం అనంతరం భారత రాజ్యాంగాన్ని తయారు చేయడానికి అహర్నిశలు కష్టపడిన జాతీయ నాయకులను మనం గుర్తు పెట్టుకోవాలని చెప్పారు.

డివిజన్ అద్యక్షుడు గంటా నూకరాజు మాట్లాడుతూ ఆరోజు ఎన్నో దేశాలు తిరిగి భారత రాజ్యాంగాన్ని డా. బి. ఆర్.అంబెద్కర్ నాయకత్వాన తయారు చేయడం అయిందని, అది జనవరి 26, 1950లో అమలులోకి వచ్చిందని, అప్పటినుండి ప్రతీ సంవత్సరం జనవరి 26ని గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటామని డివిజన్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గొలగాని నరేంద్ర కుమార్, కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వరావు, గిడుతూరి శ్రీనివాసరావు, మారోజు సంజీవకుమార్, కంచెర్ల కామేష్, , గండిబోయిన పోలిరాజు, దాసరి వెంకటేష్, సంకురుబోతు జోగారావు, గూడుపు రాజు, మురళి, దాసరి వేణుగోపాల్, మట్టా దాసు, నెక్కళ్ళ వెంకటరావు, మట్టా దేవి, మెరుగు వెంకట లక్ష్మి, మూగి నూకరాజు, వాసుపల్లి గరగయ్య, రాజగిరి రమణ తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



మధురవాడ : శిల్పారామం కళావేదికలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను విశేషంగ ఆకట్టుకొన్నాయి . కాకినాడకు చెందిన శ్ర నటరాజ నిలయ చర్మచిత్ర ప్రదర్శన కమిటీ ఆధ్వర్యంలో ప్రదర్శించిన శ్రీనివాస కళ్యాణం అనే తోలుబొమ్మలాట లో భృగు మహర్షి విష్ణువు వక్షస్థలంపై తన్నినాఅందుకు అలిగిన లక్ష్మీదేవి భూలోకానికి వచ్చే సన్నివేశం అలాగే లక్ష్మీదేవి గొల్లపడుచు వేషం ధరించి బ్రహ్మను ఆవు గ శివుని దూడగాచేసి శ్రీనివాసుని ఆకలి తీర్చే సన్నివేశం ప్రదర్శించారు .ఈ కార్యక్రమం శిల్పారామం పరిపాలన ఆధికారి . విశ్వనాథరెడ్డి పరియవేక్షణలో లో జరిగింది .

## 20వవార్డు జనసేన నాయకులు

# గంపల గిరిధర్ ఆధ్వర్యంలో

## పలు సేవా కార్యక్రమాలు

విశాఖపట్నం : 20వవార్డు జిల్లా పరిషత్ దరి జనసేన నాయకులు గంపల గిరిధరన ఆధ్వర్యంలో శనివారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి గంపల గిరిధర్ ముఖ్య అతిధిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పేదలకు, వృద్ధులకు చీరలు, విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందజేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు, ఆటో యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో నర్సీపట్నం మండలం ముందంజ

### *నీలంపేట టిడిపి నాయకులు బోళెం వెంకు నాయుడు*

నర్సీపట్నం : అభివృద్ధిలో నర్సీపట్నం మండలం ముందంజలో ఉండేందుకు రాష్ట్ర మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఎంతో కృషి చేస్తున్నారని నీలంపేట టిడిపి నాయకులు బోళెం వెంకునాయుడు తెలిపారు. గ్రామంలో సిసి రోడ్లు, అంగన్వాడీ కేంద్రానికి మరమ్మతులు, అదనంగా మరుగుదొడ్డి, చెత్తతో సంపద తయారీ కేంద్రం, పంచాయతీ కార్యాలయంతోపాటు ఎన్టీఆర్ భరోసా కింద అర్హులందరికీ పింఛన్లు పంపిణీ చేయడంలో మంజూరు చేయడంలో మంత్రి అందెవేసిన చెయ్యి అన్నారు. త్వరలోనే గ్రామంలోని నూతన పంచాయతీ కార్యాలయ భవనాన్ని మంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తామని ఆయన తెలియజేశారు.

# విజయభాను సంపాదకీయం

## వెనెజులా సంక్షోభం

లాటిన్ అమెరికా దేశమైన వెనెజులా సంక్షోభం తీవ్రస్థాయికి చేరుకున్నది. దేశాధ్యక్షుడు మదురోను కూలదోయడానికి అమెరికా బహిరంగంగా ప్రయత్నిస్తున్నది. ప్రతిపక్ష నాయకుడు జువాన్ గాయిడో బుధవారం నాడు తనకు తానే దేశాధ్యక్షుడిగా ప్రకటించుకున్నాడు. తాను తాత్కాలిక అధ్యక్షుడినేనని, వెంటనే నిష్పక్షపాత ఎన్నికలు జరుపుతానని ప్రకటించినప్పటికీ, అక్కడి ప్రభుత్వాన్ని కూలదోయడానికి అమెరికా పన్నిన ఎత్తుగడలో ఇదొక భాగమని స్పష్టమవుతూనే ఉన్న ది. గాయిడో అధ్యక్షుడిగా ప్రకటించుకున్న వెంటనే అమెరికా అతడికి మద్దతు తెలిపింది. సైన్యం తిరుగుబాటు చేసి కొత్త అధ్యక్షుడిగా ప్రకటించుకున్న గాయిడోకు మద్దతు ఇవ్వాలని అమెరికా పిలుపు ఇచ్చింది. కెనెడా యూరప్ దేశాలు, లాటిన్ అమెరికాలోని అమెరికా అనుకూల ప్రభుత్వాలు కూడా గాయిడోకు మద్దతు ప్రకటించాయి. మరోవైపు అదే ప్రాంతంలోని క్యూబా, మెక్సి కో, బొలివియా వెనెజులా నాయకులు మదురోకు మద్దతు ప్రకటించారు. రష్యా, టర్కీ కూడా అమెరికా చర్యలను తీవ్రంగా ఖండించాయి. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో జరిగినట్టుగా ప్రపంచమంతా రెండు శిబిరాలుగా చీలినట్టయింది. మదురో ప్రభుత్వాన్ని కూలదోయాలని పిలుపు ఇచ్చిన అమెరికా వెనెజులాపై మరిన్ని ఆంక్షలు విధిస్తూ, దేశాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టాలని ప్రయత్నిస్తున్నది. అవసరమైతే సైనిక జోక్యం కూడా చేసుకుంటామని ట్రంప్ ప్రకటించాడు. సైనిక జోక్యం చేసుకుంటే, మరింత సంక్షోభం తప్పదని రష్యా హెచ్చరించింది. మదురో ప్రభు త్వం అమెరికాతో దౌత్య సంబంధాలు తెగదెంపులు చేసుకున్నట్టు ప్రకటించింది. ఐరాస ఎప్పటి మాదిరిగానే శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలంటూ నామమాత్రపు ప్రకటనలు చేస్తున్నది.

వెనెజులా ఒకప్పుడు బాగా బతికిన దేశమే. చమురు, బంగారం ఎగుమతుల వల్ల వచ్చిన ఆదాయంతో ప్రజలకు అనేక సంక్షేమ పథకాల ను అమలుచేసేది. దేశనాయకుడు హ్యూగో చావెజ్ 2013లో మరణించడంతో ఆయన స్థానంలో మదురో అధికారం చేపట్టారు. ఈలో గా చమురు ధరలు తగ్గి ఆర్థిక ఇక్కట్లు మొదలయ్యాయి. అమెరికా కూడా వెనెజులాపై అనేక ఆంక్షలు విధించింది. దేశంలోని బహుళజాతి సంస్థలు దేశాన్ని అస్థిరపరుచడంలో ప్రధాన పాత్ర పోషించాయనే ఆరోపణ కూడా ఉన్నది. ఎగుమతులు దెబ్బతినడంతో, ఆహారం, మం దుల కొరత ఏర్పడ్డది. ద్రవ్యోల్బణం భారీగా పెరిగిపోయింది. కరెన్సీకి విలువ లేకుండా పోయింది. ఒకవైపు దేశంలో అశాంతిని స ృష్టించిన అమెరికా మరోవైపు ప్రతిపక్షాలను రెచ్చగొట్టడం మొదలుపెట్టింది. సైన్యాన్ని కూడా రెచ్చగొట్టింది. కానీ సైన్యం పూర్తిగా మదురోకు మద్దతుగా నిలబడ్డది. 2018 ఎన్నికలను ప్రతిపక్షం బహిష్కరించింది. ఎట్లాగూ ఓడిపోతామని తెలిసినందువల్లనే ప్రతిపక్షం ఎన్నికలను బహిష్కరించిందనేది మదురో ఆరోపణ. కానీ అమెరికా, యూరప్ దేశాలు ఎన్నికలు సక్రమంగా జరుగలేదని, మదురో ఎన్నికకు విశ్వసనీయత లేదని అంటున్నాయి. పార్లమెంట్‌లో మాత్రం ప్రతిపక్షాల మెజార్టీ ఉన్నది. కానీ న్యాయస్థానం మదురోకు మద్దతుగా వ్యవహరిస్తూ, చట్టసభను రద్దుచేసి కొత్తగా రాజ్యాంగసభను ఏర్పాటుచేసింది. ఇందులో మదురో మద్దతుదారులే ఎక్కువగా ఉన్నారు. చట్టసభలో ప్రతిపక్షాలు మెజార్టీ సాధించినప్పుడు, ఉభయపక్షాలు కలిసి దేశాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కిస్తే బాగుండేది. కానీ బయటి దేశాల మద్దతు గల ప్రతిపక్షాలు దేశాధ్యక్షుడితో ఘర్షణకు దిగాయి. మరోవైపు ఇతరదేశాల జోక్యం వల్ల పరిస్థితి విషమించింది. వెనెజులా సంక్షోభంలో ఉన్న మాట నిజమే. ఆర్థిక సంక్షోభం తీవ్రమైన రాజకీయ, సామాజి క సంక్షోభానికి దారితీసింది. మహామాంద్యంలో ఉన్నప్పుడు అమెరికా, సోవియెట్ యూనియ న్ కుప్పకూలినప్పుడు రష్యా కూడా ఇంతటి సంక్షోభంలో లేవు. దాదాపు ముప్పై లక్షల మంది తినడానికి తిండి లేక దేశం విడిచి వలసపోయారని అంచనా. భారీగా నిరసన ప్రదర్శనలు సాగుతున్నాయి. అయితే ప్రభుత్వ వైఫల్యం పట్ల అసంత ృప్తిగా ఉన్నప్పటికీ, ప్రతిపక్షాల మీద కూడా ప్రజలకు సానుభూతి లేదు. ప్రతిపక్షాలన్ని కలిసి కూడా తగిన ప్రత్యామ్నాయాన్ని అందించలేకపోతున్నాయి. ప్రచ్ఛన్నయుద్ధ కాలంలో, లాటిన్ అమెరికాలో భూమి పుత్రులు, వామపక్షశక్తు లు అధికారాన్ని చేజిక్కించుకోవడం, అమెరికా ఆ ప్రాంత ప్రభుత్వాలను కూలదోయడం కథకథలుగా విన్నాం. కానీ అమెరికా ఇంకా అహంకారపూరిత వైఖరిని వదులుకోలేదు. లాటిన్ అమెరికా దేశాలను అస్థిరత్వం పాలు చేసి అక్కడి ప్రజలు బతకలేక వలస పోయే దుస్థితిని అనేక రూపాల్లో స ృష్టిస్తున్నది.

## మల్కాపురంలోని సీనియర్ జర్నలిస్ట్‌లకు ఘన సన్మానం



మల్కాపురం : మల్కాపురంలోని పలువురు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్‌లు కలిసి సీనియర్ జర్నలిస్ట్‌లు అయన నేషనల్ వెభచానల్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షుడు శ్రీ చానల్ ఎండీ మొల్లి శ్రీనివాసరావును, నేషనల్ న్యూస్ పేపర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సెక్రటరీ నేషనల్ న్యూస్ ఎక్స్‌ప్రెస్ ఎడిటర్ కొయిలాడ పరశురామ్‌ను పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉద్దా భాస్కరరావు, పెదిరెడ్ల నానాజీ , పలువురు పత్రికా విలేకర్లు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



విశాఖ రూరల్ జిల్లా సబ్బవరం మండలం అంతకాపల్లి పంచాయితీ రావులమ్మపాలెం గ్రామంలో ఉన్న బాలుర వసతి గృహానికి ప్రముఖ వ్యాపారవేత్త, సంఘ సేవకుడు, విశాఖ జిల్లా వైఎస్సార్ సీపీ మాజీ అధ్యక్షుడు చొక్కాకుల వెంకటరావు తన స్వీయ నిధులతో ఎల్‌ఇడి స్మార్ట్ టీవీని విరాళంగా ప్రకటించారు. శనివారం అంతకాపల్లి మాజీ సర్పంచ్ చొక్కాకుల గోవింద్ ఈ టీవీని వసతి గృహంహాస్టల్ వార్డెన్ ఎం. శ్రీనివాసరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాకింగ్ స్టార్ యూత్ సభ్యులు మేడపురెడ్డి జగన్నాథం, గొంపా దేముడు, చొక్కాకుల ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.



గ్రేటర్ విశాఖ ఉత్తర నియోజకవర్గంలోని 33వ వార్డు తాటిచెట్లపాలెంలో కొలువైయున్న పరదేశమ్మ అమ్మవారు, సుబ్రహ్మణ్యస్వామిలను పరస సందర్భంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ అధ్యక్షుడు తైనాల విజయకుమార్. కార్యక్రమంలో పలువురు వార్డు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

## శాంతివర్దన మానసిక వికలాంగులకు ఫ్యాన్ బహుకరణ



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం స్దానిక న్యాయ విజన సదస్సులో భాగంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు పూర్తిచేసిన తదుపరి ప్రత్తిపాడు జూనియర్ సివిల్ జడ్జి కె.హరిబాబు గారు అన్నవరం శాంతి వర్దన వివిధ ప్రతిభా వంతుల ప్రత్యేక ఆశ్రమ పాఠశాల నందు కోర్టు మరియు బార్ అసోసియేషన్ తరపున ఫ్యాన్ మరియు నిత్యవసర వస్తువులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు బార్ ప్రెసిడెంట్ కొల్లా.వీర్రాజు,చల్లంకుర్రు.రామక ృష్ణ,మరియు రాజాల.చిట్టిబాబు, జొన్నాడ.రాజేష్, ఆకాశం. మల్లేశ్వ రరావు, సోము.గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

### నాయకుల త్యాగ ఫలమే

## గణతంత్ర దినోత్సవం



విశాఖపట్నం : నాటి నాయకుల త్యాగ ఫలమే గణతంత్ర దినోత్సవం అని ద్రోణంరాజు శ్రీనివాసరావు అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శనివారం నగర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నగర కాంగ్రెస్ కాంగ్రెస్ అధ్యక్షులు బెహరా భాస్కరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీసీసీ ప్రధాన కార్యదర్శి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ద్రోణంరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం సాధించడానికి నాటి నాయకులు ఎంతో పోరాటం చేశారని, స్వాతంత్ర్య అనంతరం దేశం స్వాతంత్రంగా వ్యవహరించాలని ప్రతి ఏడాది జనవరి 26న గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. నాటి నాయకులు దేశ భవిష్యత్ దృష్ట్యా ఎంతో మంది నాయకులు ప్రాణత్యాగం చేశారని వారి ప్రాణత్యాగమే నేడు మనం జరుపుకుంటున్న గణతంత్ర దినోత్సవమని అన్నారు. నాటి పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ సమయ స్ఫూర్తితో పనిచేయాలని అన్నారు. ముందుగా గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి, సేవాదళ్ చైర్మన్ పెంటపల్లి సత్యనారాయణ, వుడా మాజీ చైర్మన్ సీఎస్ఎన్ రాజు, కాంగ్రెస్ నాయకులు తోట వాసుదేవరావు, సునంద, గుత్తుల శ్రీను, కన్నతల్లి తదితరులు పాల్గొన్నారు.

## పంచాంగం

| మాసం : పుష్య; తిథి : సప్తమి రా.9.10; చిత్ర రా.8.25; రా.వ.1.53ల 3.28. | ఆదివారం 27 -01 -2019 |
|---|---|

**మేషం** : దైవ, పుణ్య కార్యాక్రమాల పట్ల చురుకుగా పాల్గొంటారు. దంపతుల మధ్య సఖ్యత నెలకొంటుంది. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళు, ప్రలోభాలకు పోకుండా ఏకాగ్రతతో పని చేయవలసి ఉంటుంది. స్త్రీలకు ముఖ్యుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. అయినవారితో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆలయాలను సందర్శిస్తారు.

**వృషభం** : విద్యార్థులకు పోటీ పరీక్షల ఏకాగ్రత, సమయపాలన అవసరం. ఖాదీ, పట్టు, చేనేత, కలంకారీ వస్త్ర వ్యాపారులకు ఆటుపోట్లు తప్పవు. ఉపాధ్యాయులకు ఒత్తిడి, చికా కులు అధికమవుతాయి. స్త్రీలు ఇతరులతో మితంగా సంభాషించటం క్షేమదాయకం. ఉద్యోగస్తులకు అధికారుల నుండి ఒత్తిడి, పనిభారం అధికమవుతాయి.


**మిధునం** : వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. ఏ విషయంలోను ఇతరులపై ఆధారపడక స్వయంకృషినే నమ్ముకోవడం మంచిది. ప్రేమికులకు పెద్దల నుండి వ్యతిరేకత, ఇతర్రతా చికాకులు అధికమవుతాయి.

**కర్కాటకం** : మీ సంతానం పరీక్షల పట్ల శ్రద్ధ వహిస్తారు. ఆడిటర్లకు ఒత్తిడి, కాంట్రాక్టర్లకు లాభదాయకం. ఏ విషయంలోను నిరుత్సాహం చెందక అంతా మంచికేనని సర్దుకుపోవటం శ్రేయస్కరం. ఎల్.ఐ.సి పోస్టల్ ఏజెంట్లకు ఒత్తిడి, స్పెక్యులేషన్ రంగాల వారికి చికాకులు తప్పవు. బంధువుల మధ్య సయోధ్య నెల కొంటుంది. **సింహం** : విద్యార్థులకు ఏకాగ్రత వల్ల అభివృద్ధి పొంద గలుగు తారు. కొత్త సమస్యలు తలెత్తె అవకాశం ఉంది. మెళుకువ వహించండి. మీ మాటకు సంఘంలోనూ, కుటుంబములోనూ ఆమోదం లభిస్తుంది. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదని గమనించండి. డాక్టర్లు శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు.

**కన్య** : స్త్రీలతో సంభాషించునపుడు సంయమనం పాటించండి. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు ఏకాగ్రత ముఖ్యం. గృహమునకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనాలు తలకిందులవుతాయి. ప్రముఖులను కలుసుకుంటారు

# హిందువుల పుణ్యస్థలి బాలి

### సంకీర్తన



అత్యధిక ముస్లిం జనాభా వున్న ఇండోనేషియాలోని బహు చక్కని దీవి బాలీ. బాలీలో అత్యధిక భాగం హిందువులే ఉన్నారు. దీన్ని దేవతల నివాసంగా పిలుస్తారు. అంత ప్రశాంతంగా, మనోహరంగా ఉంటుంది. 2.5 మిలియన్ల జనాభాలో 90శాతం హిందువులే ఉన్నారు. తమను ప్రశాంతంగా ఉండేట్టు చేయమని, ఎలాంటి ఆపదలు రాకుండా కాపాడాలని కోరుతూ ప్రతీ ఇంటా పూజలు నిత్యం జరుగుతూనే ఉంటాయి. ఆ మంత్రోచ్చారణ అంతటా వినవస్తూంటుంది. ప్రతీ దేవాలయంలోనూ సాయింత్రాలు పూజలు, మంత్రాల పఠనంతో ఆధ్యాత్మిక వాతావరణం కట్టేస్తుంటుంది. పలు దేశాల నుంచీ ఎందరో పర్యాటకులు వస్తూ పోతున్నప్పటికీ ఇక్కడి సంస్కృతీ సంప్రదాయాలకు మాత్రం ఎలాంటి ఆపదా కలగలేదు. ఇక్కడి ప్రధాన మతం ఆగమ హిందూ ధర్మం. 11వ శతాబ్దంలో సుమత్రా, జావాల్లో హిందూ ప్రచారం బాగా జరగడంతో బాలీలో ఆగమ హిందూ ధర్మం ఏర్పడింది. భారతదేశం నుంచీ వచ్చిన మతమే అయినప్పటికీ బాలీలో హిందు, బౌద్ధ, జావా మతాలు ఆచారంలో ఉన్నాయి. 15వ శతాబ్దంలో జావాకు ఇస్లాం రావడంతో అక్కడి కళాకారులు, సంగీతకారులు అనేకమంది బాలీకి పారిపోయారంటారు.

**సృజన సంపన్నులు:**

బాలీ ప్రజలు ఎంతో సృజన సంపన్నులు. సంప్రదాయసిద్ధమైన శక్తి సామర్థ్యాలు ఎక్కువగా మతపరమైన కార్యకలాపాలకే వినియోగిస్తారు. రామాయణం, భారతం పట్ల అపార భక్తి శ్రద్ధలున్నాయి.వాటిలోని కథలతో ఇక్కడి ప్రజలు స్ఫూర్తి పొందుతున్నారు. ప్రతీ పండుగ, సందర్భం ఎంతో ఆనందంగా, ఉత్సాహంగా, కళాత్మకంగా చేసుకోవడం వారి ప్రత్యేకత. ప్రతీ పనిలోను, ప్రతీ అంశంలోనూ సౌందర్యం తొణికిసలాడుతుంది. వారిది కళా దృష్టి కావడమే అందుకు కారణం.

**అందమైన పల్లె కూటా:**

బాలీలోని దిన్‌పాసార్, సింగరాజా పట్టణాలు ఎంతో బావుంటాయి. టూరిస్టులును అమితంగా ఆకట్టుకుంటున్న కూటా బాలీ విమానాశ్రయానికి సమీపంలోనే ఉంది. ఇదో కుగ్రామం. ఎంతో ప్రశాంతంగా ఉంటుంది.1970ల నుంచీ పర్యాటకుల రాక ఎక్కువయింది. విశ్వకవి రవీంద్రనాథ్ టాగోర్ తన 'సాగరిక' అనే కవిత 80ఏళ్ల క్రితం ఇక్కడ పర్యటనికి వచ్చినపుడు రాశారు. "విదేశీయునిగా నేను మొదటగా ఇక్కడికి వచ్చినపుడు ఆరాతి తీరంలో నువ్వు కూర్చుని వున్నావు. నన్ను ఆహ్వానించావు. మనం ఇద్దరం పువ్వుల్ని సేకరించాం. నేను మరోసారి వచ్చినపుడు నువ్వు వాణిజ్య రాకుమారుడివి. మళ్లీ నన్ను ఎంతో ఆప్యాయంగా ఆహ్వానించావు. దేవతలను కలిసి ప్రార్థించాం. నా ఆస్తులు తరగిపోయాయి. ఇవాళ నా వీణతో వచ్చాను.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# విద్యార్థులకు సంక్షేమ పథకాలు

చీడికాడ : విద్యార్థులకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందని, వీటిని ఉపయోగించుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని మాజీ మంత్రి రెడ్డి సత్యనారాయణ కోరారు. మండలంలోని ఖండివరం హైస్కూల్ హెచ్ఎం రమణ ఆధ్వ ర్యంలో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చదివిం చాలన్నారు. ఎస్ఐ సురేష్‌కుమార్ మాట్లాడుతూ, హైస్కూల్ చదువు విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేస్తుందని తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు లోను కాకుండా పాఠశాలకు, తల్లి దండ్రులకు మంచి పేరు తెవాలన్నారు. ఈ కార్యక్రమంలో శీరంరెడ్డి సూర్యనారాయణ, సుంకర శ్రీనివాసరావు. సన్నిబాబు, డి.అప్పలనాయుడు, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

ఎస్.రాయవరం : మండలంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం ఎస్.రాయవరంలో తహశీల్ధార్ కోరాడ వేణుగోపాల్, జెడ్పీ ఉన్నత పాఠశాల నుండి బజార్ సెంటర్ వరకు విద్యార్థులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు ర్యాలీ చేసి మానవహారం ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం హైస్కూల్ వద్ద విద్యార్థులకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. ప్రత్యేక కార్యక్రమంలో ఓటుహక్కు విలువల, భారత రాజ్యాంగం కల్పించిన హక్కులపై వక్తలు వివరించారు. ఓటరు తన ఓటు హక్కును నిర్భయంగా వేయాలని, ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేసినప్పుడు మంచి నాయకుడుని ఎన్నుకోవడం జరుగుతుందని సమాచార హక్కు చట్టం కార్యకర్త సీనియర్ సిటిజన్ దండు గణపతి రాజు అన్నారు. ఎన్నికల విధానంలో మార్పులు తీసుకుని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్ధార్ కోరాడ వేణుగోపాల్, ఎస్ఐ కె.కుమార్‌స్వామి, బాల, ఆర్‌లు నానాజీ, సాయి, గోవిందరావు, పాపారావు, కె.గణేష్, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# జనసేనలో పలువురి చేరిక



అనకాపల్లి : కశింకోట మండలం సుందరయ్యపేటకు చెందిన పలువురు యువకులు శనివారం జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. వారందరికీ సీతారాం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ జనసేన పార్టీ కేవలం జనానికి సేవ చేయడానికి పుట్టిన పార్టీ అనేది ప్రతి కార్యకర్త గుర్తుంచుకుని ముందుకు సాగాలన్నారు. విద్య, వైద్యం, ఆకలి విషయంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా జనసేన పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ ఉమర్, దాడి బుజ్జి, కాండ్రేగుల సునీల్, సురభి హరీష్, గల్లా వినోద్, పాము పైడిరాజు, రాజనాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మనిషికి ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం
## సినీ నటుడు సుమన్



రవీంద్రభారతి: మనిషి జీవితంలో సంపాదన ఒక్కటే లక్ష్యం కాకూడదని, ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలని సినీ నటుడు సుమన్ అన్నారు. పంచకుల్ పరియోజన పేరిట రవీంద్రభారతి సమావేశ మందిరంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథి సుమన్ హాజరై మాట్లాడుతూ.. గురుకులంలో చదువుకున్నానని, అక్కడే ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలు తెలుసుకునే అవకాశం కలిగిందన్నారు. నటజీవితంలో అడుగుపెట్టాక రోజుకు నాలుగైదు గంటలు పడుకుంటే ఎంతో గొప్ప అన్నారు. నిత్యం ప్రయాణాలు, మారే ఆహారం వంటివి తన జీవన విధానాన్నే మార్చి వేశాయన్నారు. షుటింగ్‌ల నిమిత్తం వివిధ దేశాలు, రాష్ట్రాల పర్యటించే క్రమంలో ఆయా ప్రాంతాల భోజనం తినితిని.. చివరకు ఇంట్లో భోజనం చేస్తే ఆరోగ్యం ఇబ్బంది పెట్టే పరిస్థితి ఏర్పడిందన్నారు.

# స్వర్ణలతకు 'బెస్ట్‌నర్స్' అవార్డు


## - గణతంత్ర వేడుకల్లో కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ చేతుల మీదుగా ప్రదానం



గణతంత్ర వేడుకల్లో స్టాఫ్ నర్స్ స్వర్ణలతకు ఉత్తమ సేవా పురస్కారాన్ని అందజేస్తున్న కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ జి. అర్జున

విశాఖపట్నం : అంకితభావంతో కీలక విభాగాల్లో విధులు నిర్వహించిన పలువురిని శనివారం గణతంత్ర వేడుకల సందర్భంగా కింగ్ జార్జ్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి. అర్జున ఉత్తమ సేవా పురస్కారాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ కేజీహెచ్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే తలమానికమైన వైద్య సేవలు నిరంతరాయంగా అందించడంతోపాటు, ఎమర్జెన్సీ, వీఐపీ విజిట్, ప్రొటోకాల్ విధులకు అడ్డు చెప్పకుండా సేవలందించి ఆస్పత్రి పరవు ప్రతిష్ఠలు ఇనుమడింపజేసిన స్టాఫ్ నర్స్ నందిక స్వర్ణలతకు ఈ విశిష్ఠ పురస్కారం దక్కింది. వివిధ విభాగాల్లో సేవలందించిన వైద్యులు, వైద్యేతర సిబ్బంది కూడా ఈ పురస్కారాలందుకున్నవారిలో ఉన్నారు.

## ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో
# ఘనంగా 70వ గణతంత్ర దినోత్సవ వేడుకలు







విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో శనివారం 70వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంస్థ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ హెచ్.వై.దొర జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గణతంత్ర దినోత్సవ సందేశంలో వినియోగదారులకు, సంస్థ అధికారులకు, ఉద్యోగులకు మరియు ఇతర సిబ్బందికి, పత్రికా ప్రతినిధులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

24×7 నిరంతరాయ, నాణ్యమైన విద్యుత్‌ను వినియోగదారులందరికి అందించాలనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యానికి అనుగుణంగా సిబ్బంది అంతా పనిచేసి సంస్థ సర్వతోముఖాభివృద్ధికి పాటు పడాలని పేర్కొన్నారు. విశాఖసిటీలో 23 సబ్ స్టేషన్ల పరిధిలో 720 కోట్ల రూపాయల ప్రపంచ బ్యాంక్ రుణంతో భూగర్భ విద్యుత్ కేబుల్ వ్యవస్థ పనులు జరుగుచున్నవని తెలిపారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా సంస్థ ఉద్యోగుల చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏపీఈపీడీసీఎల్ స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నవారికి కూడా సిఎండి జ్ఞాపికను అందజేసి అభినందించారు. చీఫ్ జనరల్ మేనేజర్ పి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బొడ్డు శేషుకుమార్, చంద్రశేఖర్, శోభా హైమా వతి, ఎం.శ్రీనివాసరావు, డి.ధర్మారావు, సిజిఎంలు, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 28వ వార్డులో ఎ.పి.టిడ్-కో లబ్ధిదారులకు
# ఇండ్లు ఎల్లాటిమెంట్ కాపీల బట్వారీ



విశాఖపట్నం : జి.వి.ఎం.సి. 28వ వార్డులో ఉన్న గౌరీ కమ్యూనిటీహాలులో 70వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని 28వ వార్డు ఎ.పి.టిడ్ కో లబ్ధిదారులు 80 మందికి ముఖ్యఅతిథి అయిన దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ చేతులమీదుగా పట్టాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంపిక చేసిన ప్రదేశం నందు జి+3 విధానంలో బ్లాక్ల నిర్మాణం చేయబడును. కేంద్రప్రభుత్వం నుండి రూ. 1,50,000/-లు, రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ.1,50,000/-లు సబ్సిడీ విడుదల చేయబడుతుంది. బ్యాంకు ఋణం లబ్దిదారుని అర్హతను బట్టి మంజూరు చేయబడును. బ్యాంకు ఋణం పూర్తిగా చెల్లించిన తరువాత కేటాయించిన ఇంటిపై లబ్దిదారునికి సంపూర్ణ యాజమాన్యపు హక్కు కల్గును. కేటాయించిన ఇల్లు కుటుంబంలో అర్హత కల్గిన మహిళ పేరున లేదా ఉమ్మడిగా మాత్రమే రిజిస్ట్రేషన్ చేయ బడును. ప్రతి ఇంటి బ్లాక్‌కు త్రాగునీరు విద్యుత్, రహ దారులు, డ్రైనేజ్ మొదలగు మౌలిక సదుపాయాలు కల్పించ బడును. ఈ యొక్క పథకా లన్నియు ప్రజలు సద్వినియోగం లని కోరినారు. ఈ సభకు సభాధ్యక్షత వహించిన తెలుగు దేశం పార్టీ జిల్లా అధికారప్రతినిధి విల్లూరి డాక్టర్ చక్రవర్తి మాట్లాడుతూ వార్డు ప్రజలకు ముందుగా 70వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబ నాయుడు ప్రతి పేదవాడికి ఇండ్లు ఇవ్వాలనే దృఢ సంకల్పంతో 110కి పైగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలందరికీ చేరేటట్లు కృషిచేస్తున్న వ్యక్తులు చంద్రబాబు నాయుడు, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్. అందులో భాగంగా 28వ వార్డు టిడ్ కో లబ్దిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేయడం ఎంతో సంతోషదాయకంగా వుందని ఆయన అన్నారు. రేపు వచ్చే 2019 ఎలక్షన్లలో 174 అసెంబ్లీ సీట్లకుగాను 150 పైగా వస్తాయని అలాగే 25 పార్ల మెంటు సీట్లలో 23 వస్తాయని ఆయన జోస్యం చెప్పారు. మరలా ముఖ్యమంత్రి మీరేనని ఈ సభలో మహిళలందరూ హర్షద్వానాలు చేసి, 'చంద్రన్నకు కృతజ్ఞతలు' తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో వివిధ మహిళా సంఘాల అధ్యక్షురాలు విల్లూరి తిరుమలదేవి, సత్య, మాధవి, గౌరమ్మ, కిరణ్మయి, జ్యోతి, లక్ష్మి, తులసి, మీన తదితరులు పెక్కు సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# 46వ రోజుకు చేరిన దీక్షలు



అనకాపల్లి : మండలం టి. వెంకుపాలెం గ్రామ పరిధిలోని సర్వే నెంబరు 67,68 లో గల భూమిలో సాగు రైతులకు పరిహారం చెల్లించాకే భూములు సేకరించాలనే డిమాండ్ తో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం చేపట్టిన రిలే దీక్షలు శనివారం నాటికి 46 వ రోజుకు చేరుకున్నాయి. దేశ ప్రధానికి, రాష్ట్రపతికి ఢిల్లీలో వినతులు అందజేసిన సీతారాం తిరిగి వచ్చిన తర్వాత ఇక్కడ దీక్షలు యధావిధిగా కొనసాగించారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల సానుకూలంగా స్పందించి న్యాయం చేస్తుందనే నమ్మకం ఉందని తెలిపారు. రైతులకు అన్యాయం చేయాలని చూసిన ఎమ్మెల్యే పీలా గోవిందు దురా గతాలను అడ్డుకుని రైతులకు న్యాయం చేసే విషయంలో ఎంత పెద్ద పోరాటానికైనా తాము సిద్ధంగా ఉన్నామని సీతారాం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ ఉమర్, దాడి బుజ్జి, దాడి పరదేశినాయుడు, కాండ్రేగుల సునీల్, సురభి హరీష్, గల్లా వినోద్, మళ్ల రాజా, రైతులు కుండల లోవరాజు, ఉరుకూటి అప్పా రావు, భరణికాన ముత్యాలు, ఉరుకూటి సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నగర కార్యాలయంలో
# ఘనంగా 70వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



విశాఖపట్నం : భారతీయ జనతా పార్టీ నగర కార్యాలయంలో 70వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నగర అధ్యక్షులు వీ.నాగేంద్ర అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జాతీయ కార్యవర్గ సభ్యులు విశాఖ పట్నం పార్లమెంట్ సభ్యులు కంభంపాటి హరిబాబు, విష్ణుకుమార్ రాజు, మాధవ్ విచ్చేశారు. ఈ సందర్భంగా డా.ఖ హరిబాబుమాట్లాడుతూ భారత దేశం రాజ్యాంగం రచించి ఈరోజుకి 69 సంవత్సరాలు గడిచాయి అని అలాగే దేశంలో మౌలిక వసతుల అభివృద్ధి వృద్ధి రేటు గణనీయంగా పెరిగింది అని తెలియజేశారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రభుత్వంలో దేశం అభివృద్ధి మరియు ఆర్థిక అభివృద్ధి దిశగా ముందు అడుగులు వేస్తుంది అని అన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం కృషి చేసిన మహనీయులను గుర్తు చేసుకొని వారి త్యాగఫలితం వల్ల మనం ఈరోజు స్వేచ్ఛా వాయువులు తీసుకుంటున్నాం అని గుర్తుచేశారు. పార్టీ నాయకులకు కార్యకర్తలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి రవీంద్ర రాజు, రాష్ట్ర కార్యదర్శి సాగి కాశీ విశ్వనాథ రాజు, రాష్ట్ర మాజీ అధ్యక్షులు చలపతి రావు, అధికార ప్రతినిధి సుహాసిని ఆనంద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణ రావు, ప్రకాష్ రెడ్డి , రత్న కుమారి, నరేంద్ర ప్రకాష్, బుద్దా లక్ష్మి నారాయణ, సుబ్బరామిరెడ్డి, మాదేటి కనకారావు, ప్రధాన కార్యదర్శి కేశవకాంత్, వీ.రవీంద్ర రెడ్డి, అప్పల కొండ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ దుర్గరాజు, కృష్ణం రాజు, ఇంద్రసేనా రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పంచగ్రామల భూసమస్యపై 48గం॥ నిరాహారదీక్ష ప్రారంభం



సింహాచలం : అడివివరం వెంకటాపురం చీమలాపల్లి వేపగుంట పురుషోత్తపురం మొదలగు పంచగ్రామాల భూసమస్య పరిష్కారం కోరుతూ సమైఖ్య ప్రజా రైతు సంక్షేమ సంఘము ఆధ్వర్యంలో సింహచలం మెయిన్రోడ్ జంక్షన్ టాక్సీ స్టాండ్లో 48 గంటల నిరాహారదీక్ష ను మాజీ వైస్ ఛాన్సలర్ కె వి రమణ ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమం ప్రారంభించారు.

ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ఎన్నోఏళ్లుగా పంచగ్రామల ప్రజలు భూసమస్యతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారుఅని టిడిపి నాయకులు అధికారంలోకి రాగానే సమస్య పరిష్కరిస్తామని చెప్పి కాలం గడిపేసారని ఇప్పుడు సమస్య కోర్టులో ఉందని మాటలు చెప్తున్నారని...

ఇప్పటకైనా సమస్య పరిష్కరించాలని లేక పోతే మరింత ఉద్యమిస్తామని తెలిపారు సమైక్య ప్రజా రైతు సంక్షేమ సంఘము ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరాహారదీక్ష లో ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధానకార్యదర్శి ఏ. అజాశర్మ ,సమైక్య ప్రజా రైతు సంక్షేమ సంఘము కార్యదర్శి టి.వి.కృష్ణంరాజు, బి.సూర్య నారాయణ, పి.సత్యనారాయణ, డి.అప్పలనాయుడు, ప్రతాప్, కె.వెంకటరావు,వమనమూర్తి, ఓ.జనాకి, పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ హెల్పింగ్ హేండ్స్ ఆధ్వర్యంలో
# 60 అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణ



మల్కాపురం : మల్కాపురంలోని ప్రధాన రహదారులపై భూష సుకన్య సహకారంతో ఫ్రెండ్స్ హెల్పింగ్ హేండ్స్ ఆధ్వర్యంలో 60 అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. మల్కాపురం నుండి కోరమాండల్ గేటు వరకు 60 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాంబాబు, సంఘ సభ్యులు, చిన్నారులు పాల్గొన్నారు.

HOUSE FOR SALE
విశాఖపట్నం అల్లిపురంలో
గ్రౌండ్‌ఫ్లోర్ 13 లక్షలు,
1వ ఫ్లోర్ 12 లక్షలు
2వ ఫ్లోర్ 11 లక్షలు
మొత్తం కలిపి కూడా అమ్మబడును.
బ్యాంకులోను సదుపాయం కలదు.
సెల్ నెం : 9849655666

# అవార్డులు బాధ్యతను మరింత పెంచుతాయి

ఉత్తమ సూపర్వైజర్గా ఎన్. పద్మశ్రీ

కాకినాడ,/ చింతూరు: చేసిన సేవకు, విధి నిర్వహణకు లభించే గుర్తింపు లో భాగంగా రిపబ్లిక్ డే అవార్డు రావడం విధి నిర్వహణలో బాధ్యతను మరింత పెంచుతుందని ఐ సి డి ఎస్ సూపర్వైజర్ ఎన్. పద్మశ్రీ పేర్కొన్నారు. ఐటిడిఏ ఆధ్వర్యంలో చింతూరు లో జరిగిన 70వ రిపబ్లిక్ డే వేడుకల్లో ఆమెకు ఉత్తమ సూపర్వైజర్ అవార్డు లభించింది. దాంతో ఆమె ఖాతాలో మూడు అవార్డులు చేరాయి. మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ తూర్పు గోదావరి జిల్లా ఆధ్వర్యంలోని తాళ్ళరేవు ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ లో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు సక్రమంగా నిర్వహించినందుకు అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ప్రశంసలతో పాటు అవార్డు లభించింది. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా పోషకాహార నిర్వహణ లో మరోఅవార్డు లభించింది. పిఠాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు లో గొల్లప్రోలు సెక్టార్లో పనిచేసిన పద్మశ్రీ ....మూలపేట సెక్టార్లో విధులు నిర్వహించారు. గత ఏడాది ఆగస్టు నెలనుంచి డిప్యూటేషన్పై కూనవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో ఆమె విధులు నిర్వహిస్తున్నారు. మారుమూల కొండల ప్రాంతాల్లో సైతం అంగన్వాడి కేంద్రాలను సమర్థవంతంగా తీర్చిదిద్దడంలో చేసిన కృషికి ప్రస్తుతం రిపబ్లిక్ డే అవార్డు లభించింది. ఈ అవార్డును ఐటిడిఏ పివో అభి షిక్త్ కిషోర్ అందజేశారు.

ఈ సందర్భంగా పద్మశ్రీని పలువురు సూపర్వైజర్లు అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా పి డి సుఖ జీవన బాబుకు కూనవరం ఐ సి డి ఎస్ సిడి పీవో గజలక్ష్మి కి, పిఠాపురం సిడిపిఓ జెసి ఫ్లోరెన్సు్కు పద్మశ్రీ కృతజ్ఞతలు తెలిపారు.

## విశాఖ వెల్డింగ్ ఫాబ్రికేషన్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన డైరీ ఆవిష్కరణ



విశాఖపట్నం : విశాఖ వెల్డింగ్ ఫాబ్రికేషన్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 8 సం లు పూర్తి చేసుకోని 9 సంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ కె.కె.రాజు విచ్చేసారు. గణతంత్ర దినోత్సవమును పురస్కరించుకొని కె కె రాజు జెండా ఆవిష్కరణ చేసి తదుపరి అసోసియేషన్ యొక్క డైరి ఆవిష్కరణ చేయడం జరిగినది. అధ్యక్షులు:బి.ప్రకాష్ ప్రధాన కార్యదర్శి: సిహెచ్.ఎన్.శ్రీనివాసరావు వైస్ ప్రెసిడెంట్:కె.గంగరాజు

జాయింట్ సెక్రటరీ: బి.భూలోక, కె.శివ,ధనుంజయ్, లోకేష్, ముత్యాల రావు, ప్రసాద్,వి.మహేశ్వర రావు, జి.సూరిబాబు, మొదలగు వారు పాల్గొన్నారు.

# దొర... సుబ్బారావులకు ప్రతిభా పురస్కారాలు

కాకినాడ : జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కార్యాలయంలో పర్యావేక్షణాధికారులుగా విధులు నిర్వహిస్తున్న బాపన్నదొర, కొండేపూడి సుబ్బారావు,సీనియర్ అసిస్టెంట్ మాతా బాబి అందించిన సేవలకుగాను ఉత్తమ ప్రతిభా పురస్కారాలు అభించాయి.70వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శనివారం కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకలలో కలక్టర్ కార్తి కేయ మిశ్రా నుండి అవార్డులు స్వీకరించారు.ఆశాఖ ఉప సంచాలకులు ఎంఎస్.శోభారాణి, సూచనలు సలహాల మేరకు జిల్లా సంక్షేమ వసతి గృహాల అభివృద్ధికి పలు చర్యలు చేపట్టి విజయవంతంగా అమలు చేస్తున్నారు.అందులో భాగంగా ఉత్తమ సేవలకు గాను వీరి ఇరువురు ప్రసంశా పత్రాలు అందుకున్నారు.పురస్కారాలు పొందిన సూపరింటెండెంట్లు బాపన్నదొర, కొండేపూడి సుబ్బారావు,సీనియర్ అసిస్టెంట్ మాతా బాబిలను డిడి ఎంఎస్.శోభారాణి,సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు డిడి.శోభారాణికి కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యుత్ శాఖ ఏఈ ప్రమోద్‌కు పురస్కారం

కాకినాడ : కాకినాడ ప్రతాప్ నగర్ విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈ (డి6) ప్రమోద్ డిపార్ట్ మెంటల్ పురస్కారం అందుకున్నారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యుత్ శాఖ ప్రతీ జిల్లా నుండి ఉత్తమ విధులు నిర్వహించిన వారిని ఎంపిక చేసి చెస్ట్ మెరిట్ అవార్డు ప్రకటిస్తుంది.ఈ సంవత్సరం జిల్లా నుండి ఏఈ ప్రమోద్ ఎంపికయ్యారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా శనివారం విశాఖ పట్టణం ఏపిఈపిడిసిఎల్ కార్యాలయం నందు సంస్థ సింఎండి హెచ్‌వై దొర చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు.ప్రోత్సహిస్తున్న పైఅధికారులకు సహకరిస్తున్న క్రింది స్థాయి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# డా.పివివికి డిపార్ట్‌మెంటల్ పురస్కారం

కాకినాడ : తూర్పుగోదావరి జిల్లా ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి మెడిసిన్ విభాగాధిపతి డా. పివివి.సత్యనారాయణ ఉత్తమ సేవలకుగాను శాఖా పురస్కారం అందుకున్నారు.7వ గణతంత్ర వేడుకల సందర్భంగా కాకినాడ రంగరాయ వైద్యకళాశాల ప్రాంగణంలో జరిగిన వేడుకలలో ప్రిన్సిపాల్ ఆర్.ప్రిన్సిపాల్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. ఈసందర్భంగా డా.సత్యనారాయణను పలువురు వైద్యులు మిత్రులు అభినందించారు.

# మహాత్ముల సేవలు మహనీయం

## విజెఎఫ్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



విశాఖపట్నం : భారత స్వాతంత్ర పోరాటంలో ఎంతో మంది మహనీయులు అందించిన సేవలు మహనీయమని వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు కొనియాడారు. శనివారం విజెఎఫ్ వినోద వేదికలో 70 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. తొలుత జాతీయ పతాకాన్ని గంట్ల శ్రీనుబాబు చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్ముల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. విద్యా వైద్యంతో పాటు సభ్యులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. విజెఎఫ్ కార్యదర్శి శోడిశెట్టి దుర్గారావు మాట్లాడుతూ నాటి త్యాగమూర్తుల త్యాగ ఫలితమే మనకు స్వాతంత్ర్య ఫలాలు సిద్ధించాయన్నారు. జర్నలిస్టులకు మహనీయులే ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో విజెఎఫ్ ఉపాధ్యక్షులు నాగరాజు పట్నాయిక్, నానాజి, జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్, కోశాధికారి పిఎన్ మూర్తి, కార్యవర్గ సభ్యులు గిరిబాబు, ఈశ్వరరావు, గయాజ్, శేఖర్ మంత్రి, వరలక్ష్మి, సీనియర్ పాత్రికేయులు కామన్న, రాజారావు, నాగు, సునీల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారస్తులు అందరూ వైస్సార్ సీపీ కి ఒక్క అవకాశం ఇవ్వండి




విశాఖపట్నం : వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో దక్షిణ నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు సనపల రవీంద్రభరత్ మరియు వైస్సార్ కుటుంబ సభ్యులు 24వ వార్డు పరిధిలో గల వ్యాపారస్తుల మద్దతు కోరుతూ నవారత్నాలు గురించి వివరిస్తూ డాక్టర్ రమణమూర్తి గారిని గెలిపించాలని ఫ్యాన్ గుర్తుకు ఓట్ వేయమని కోరడం జరిగింది.

ఈ సందర్భంగా రవీంద్రభరత్ మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గ వ్యాపారులు కాలుష్య కోరల్లో చిక్కుకుని వ్యాపారాలు సాగిస్తున్నారని తద్వారా అనారోగ్యానికి గురవుతున్నారన్నారు జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం ఏర్పడ్డాకే వ్యాపారస్థుల జీవితాలు బాగుపడతాయి అని అన్నారు ఈ కార్యక్రమంలో 24వ వార్డు అధ్యక్షులు సన్యాసిరావు, 24వ వార్డు వాణిజ్య అధ్యక్షులు సతీష్,గురజాపు రవి, గుంటా శేషా రత్నం, కోసురు సురేష్, కిరణ్, కృష్ణ, సి హెచ్ శివ, వల్లి శ్రీను మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

**పరవాడనూతన సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా పి.పైడిపునాయుడు శనివారము బాద్యతలు స్వీకరించారు.ఈయన గతంలో పరవాడ సచ్ ఇన్ స్పెక్టర్ గాపనిచేసారు. ఇక్కడ సిఐగాబాద్యతలు చేసిన బి.సి.హెచ్ స్వామినాయుడు బదిలీ అయ్యారు.**




# డా.బిఆర్.అంబేద్కర్ కు ఘన నివాళులు



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరంలో గణతంత్ర రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రావిచెట్టు సెంటర్ లో గల అంబెడ్కర్ విగ్రహానికి ముందుగా పూలమాలవేసి ఆయనచేసిన కృషిని,రాజ్యాంగ అమలును ప్రశంసించారు.అన్ని వర్గాల భారతదేశ ప్రజల హక్కులను పొందిపరిచి భారతదేశానికే దశదిశలను నిర్ధేశించిన డాక్టర్.అంబెడ్కర్ దేశానికే గర్వకారణమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు రాజాల.చిట్టిబాబు,సరమర్ల.మధుబాబు,జిల్లా పరిషత్ స్కూల్ ప్రధానోపాధ్యా యురాలు నిర్మలాకుమారి,రవి మాస్టర్,దడాల. సతీష్ , ఇనకోటి వీరబాబు,కొత్తపల్లి.శ్రీను,తాటిపాక. సింహాచలం, గుల్లా.దాసు, బలువు. రాంబాబు మరియు పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర వేడుకల్లో ప్రముఖులకు తేనీటి విందు





యానాం : 70వ గణతంత్ర దినోత్సవ వేడుకలను యానాంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం స్థానిక జీఎంసి బాలయోగి క్రీడా మైదానంలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు మువ్వన్నెల జెండాను ఎగురవేసి పోలీసులు, హెూంగార్డులు, వివిధ పాఠశాళ విద్యార్థులు ఇచ్చిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి శకటాలను ఈ వేడుకలలో ప్రదర్శిఇంచారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు దేశభక్తి గేయాలు, నృత్య ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. జాతీయ పతాక ఆవిష్కరణకు ముందు పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు ప్రత్యేక అలంకరించిన వాహనంపై పోలీసుల కవాతును పరిశీలించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, వివిధ శాఖలకు చెందిన అధికారులకు అవార్డులను, బహుమతులను ప్రదానం చేశారు. స్థానిక ప్రభుత్వ అతిధి గృహం వద్ద పట్టణ ప్రముఖులకు పరిపాలనాధికారి తేనీటి విందునుఇచ్చారు. ఈ సందర్భంగా పరిపాలనాధికారి దవులూరి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసి తద్వారా రాజ్యాంగ హక్కులను ప్రజలకు ధారాదత్తం చేసిన నేటి రోజున ప్రజలందరకూ ఎంతో గౌరవ ప్రదమైన రోజన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి ప్రభుత్వానికి అందించిన రోజు మరువలేనిదన్నారు. ఆయన స్ఫూర్తిని, సేవలను ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమలో నవోదయ విద్యార్థులు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గేయాలు, నృత్యప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎస్పీ నితిన్ గౌహల్, మునిసిపల్ కమిషనర్ గౌరీ సరోజ, విద్యాశాఖాధికారి కాలే సాయినాథ్, సిఐ గిడ్ల సత్యనారాయణ, వివిధ శాఖలకు చెందిన అధికారులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# మార్చి 21న కవితల పోటీ

యానాం : ప్రపంచ కవితా పోటీల సందర్భంగా కవిసంధ్య సాహిత్య సాంస్కృతిక సంస్థ, జైనీ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సహకారంతో కవితల పోటీలు నిర్వహించనున్నట్లు కన్వీనర్ దాట్ల దేవదానంరాజు తెలిపారు. కవిత్వంలో కొత్త తరహాను ప్రోత్సహించేందుకు ఈ కవితల పోటీలన్నారు. ప్రథమ బహుమతిగా రూ. 3,000లు, ద్వితీయ బహుమతిగా రూ. 2,000లు, తృతీయ బహుమతిగా రూ. 1,000లు, 10 మంచి కవితలకు రూ. 500 చొప్పున ప్రోత్సాహక బహుమతులు ఇవ్వనున్నామన్నారు. సమకాలీనమయిన వస్తువు, ఆధునికమైన భాష, అభివ్యక్తితో కూడిన వచనా కవితలు మాత్రమే పోటీలో పరిశీలిస్తామన్నారు. ఈ పోటీలో పాల్గొనదలచిన వారు రూ. 200లు ఎంట్రీ ఫీజు చెల్లించాలన్నారు. బహుమతులు మార్చి 21న యానాంలో జరిగే ప్రపంచ కవితల దినోత్సవ సభలో ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. కవితలు పంపేందుకు చివరి తేదీ ఫిబ్రవరి 15గా నిర్ణయించామన్నారు. కవితలు పంపవలసిన చిరునామా డాక్టర్ దేవదానం రాజు, ఉపాధ్యక్షుడు, కవిసంధ్య, 8-1-048, విక్రయ నగర్, యానాం, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్‌కు పంపాలన్నారు. మిగిలన వివరాలకు ఫోన్ నెం. 9440105087కు తెలియజేయాలన్నారు.



***వైయస్సార్ సీపీ నగర పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగర వైకాపా అధ్యక్షుడు మళ్ల విజయ్ ప్రసాద్ జాతీయ జెం0డను ఎగురవేశారు. అనంతరం నగర పార్టీ పెద్దలు గణతంత్రదినోత్సవం యొక్క విశిష్టతను తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ముఖ్యనాయకులతోపాటు.పలు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.***

## ఘనంగా శ్రీ సత్య సాయి విద్య విహార్ నందు

# గణతంత్ర దినోత్సవ వేడుకలు

అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక శ్రీ సత్య సాయి విద్య విహార్ నందు గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి విద్యా విహార్ కరస్పాండెంట్ శ్రీ హరి ప్రసాద్ గారి ఆధ్వర్యంలో 70 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం ప్రత్యేకతను చక్కని వాక్యాలతో చక్కగా వివరించారు. అనంతరం ప్రిన్సిపాల్ గారు జెండా ఆవిష్కరించారు.జండా ఆవిష్కరణ అనంతరం విద్యార్థులు పలు జాతీయ గీతాలను అలరించారు.ప్రతి భారతీయుడు గర్వించ ఈ పర్వదినంను పురస్కరించుకొని పలువురు చిన్నారులు సైతం చక్కని ఉపన్యాసాలు ఇచ్చారు. ఇందులో భాగంగా అనిశెట్టి.అభిరామ్ అనే చిన్నారి గణతంత్ర దినోత్సవ వేడుకల గురించి తనదైన శైలిలో చక్కగా వివరించాడు.

ఈ సందర్భంగా అనిశెట్టి.అభిరామ్ ను పలువురు అభినందించారు.అనంతరం ప్రిన్సిపల్ మరియు కరస్పాండెంట్ శ్రీ హరి ప్రసాద్ గారు గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ దేశం కోసం తన ప్రాణం సైతం అర్పించిన ఎందరో స్వాతంత్ర సమరయోధులు గురించి వివరిస్తూ విద్యార్థినీ విద్యార్థులతో దేశభక్తిని గురించి వివరించి చెప్పారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి.శివ కుమార్ మరియు ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# శరవేగంగా ప్రతిపథాన స్మార్ట్ సిటీ




( మొదటి పేజీ తరువాయి )

పుట్ సబ్సిడీ క్రింద 1.58 లక్షల రైతులకు రూ.48 కోట్లు పంపిణీ చేశామన్నారు. రైతు రథం పథకం క్రింద రూ.16.75 కోట్ల రాయితీ పై 1,064 ట్రాక్టర్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు.

రూ.2,022 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టబడిన బాబు జగ్జీవన్ రామ్ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకం ద్వారా 1.30 లక్షల ఎకరాలకు సాగునీరు, పరిసర గ్రామాలకు త్రాగునీరు అందించడం జరుగుతుందన్నారు. పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులు ఈ ఏడాదిలో పూర్తి చేసేందుకు శరవేగంతో జరుగుతున్నాయని, ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాలో ఒక లక్షా 45 వేల ఎకరాలు సశ్యశ్యామలం అవుతుందన్నారు.





జిల్లాలో 371 డిజిటల్, 205 వర్చ్యువల్ క్లాస్ రూములను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బడికొస్తా పథకం క్రింద 12,962 సైకిళ్లు పంపిణీ చేశామని, మరో 25,766 సైకిళ్ల పంపిణీకి ప్రణాళిక రూపొందించామన్నారు.

ఎన్.టి.ఆర్.వైద్య సేవ ద్వారా రూ.398.05 కోట్లు వెచ్చించి 1.50 లక్షల మందికి వైద్య సేవలు అందజేయడం జరిగిందన్నారు. ఎన్.టి.ఆర్. వైద్య పరీక్షలు పథకం క్రింద 7.81 లక్షల మందికి 34.71 లక్షల రోగ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేయడం జరిగిందన్నారు. 6,400 మందికి ఉచిత డయాలసిస్ వైద్య సేవలు అందజేయడంతో పాటు 27 తల్లీ బిడ్డ ఎక్స్‌ప్రెస్ ద్వారా 87 వేల మందికి లబ్ది చేకూర్చడం జరిగిందన్నారు.

గత మూడేళ్ల కాల వ్యవధిలో ఎన్.టి.ఆర్ .గ్రామీణ, పట్టణ గృహ నిర్మాణ పథకం మరియు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకాల క్రింద రూ.2,396 కోట్ల అంచనా విలువైన లక్షా 16 వేల 310 గృహాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. వీటిలో ఇప్పటి వరకూ రూ.649 కోట్లు వెచ్చించి 41 వేల 86 గృహాలను పూర్తి చేయడం జరిగిందని, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు.

నగరంలో నిర్వహించిన 3 భాగస్వామ్య సదస్సుల ద్వారా జిల్లాలో రూ.88,953.4 కోట్ల పెట్టుబడులతో 51 పరిశ్రమల స్థాపనకు ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగిందని, వీటి ద్వారా 1.08 లక్షల మందికి ఉపాధి కల్పించబోతున్నట్లు తెలిపారు. దేశంలోనే ప్రప్రథమంగా 270 ఎకరాల్లో ఎ.పి.మెడ్ టెక్ జోన్‌ను జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఏడాదికి 12 వేల కోట్ల టర్నోవర్‌కు అవకాశం ఉన్న ఈ జోన్లో ఇప్పటికే 32 యూనిట్లు ఆపరేషన్ ప్రారంభించడం జరిగిందన్నారు.

మహిళా సాధికారత సాధనే లక్ష్యంగా చంద్రన్న చేయూత పథకం క్రింద 4.88 లక్షల డ్వాక్రా మహిళల ఆర్థిక పరిపుష్టి కై ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున మొత్తం రూ.485.25 కోట్లును స్వయం సహాయక సంఘాల బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. గత నాలుగున్నరేళ్లలో 4.88 లక్షల డ్వాక్రా మహిళలకు రూ.1,985 కోట్ల వడ్డీలేని రుణాలు అందజేయడం జరిగిందన్నారు.

గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో భాగంగా ఈ ఏడాది నేటి వరకూ 5.44 లక్షల మందికి 1.77 కోట్ల పనిదినాలు కల్పించి రూ.350 కోట్ల వేతనాలను చెల్లించడం జరిగిందన్నారు. రూ.269 కోట్ల మెటీరియల్ కంపొనెంట్ నిధులను వెచ్చించామన్నారు.

స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా రూ.380.70 కోట్ల వ్యయంతో 2.53 లక్షల మరుగు దొడ్లను నిర్మించడం జరిగిందన్నారు. విద్యుత్ ను ఆదా చేసే 61,059 లక్షల ఎల్.ఇ.డి. వీధి దీపాలను 301 గ్రామ పంచాయితీలలో ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. శతశాతం గృహాలకు కుళాయిల ద్వారా త్రాగునీటి సరఫరా కై రూ.1,000 కోట్ల అంచనా విలువతో చేపట్టనున్న 10 పనులకు త్వరలో టెండర్ల ఖరారు చేయనున్నామన్నారు.

నిరు పేదలకు ఆహార భద్రత కల్పించాలనే లక్ష్యంతో జిల్లాలోని 14 లక్షల 53 వేల 563 మంది తెలుపు, అంత్యోదయ అన్న యోజన, అన్నపూర్ణ మరియు ఎ.పి.ఎల్. రేషన్ కార్డు హోల్డర్లకు ప్రతి నెలా నిత్యావసర సరుకులను నామ మాత్రం రేట్ల కే పంపిణీ చేయడం జరుగుచున్నదన్నారు. కొత్తగా 41 వేల 612 తెలుపు రేషన్ కార్డులను మంజూరు చేశామన్నారు. దీపం పథకం క్రింద జిల్లాలో 12 లక్షల 85 వేల 630 కుటుంబాలకు వంట గ్యాస్ కనెక్షన్లను మంజూరుచేసి పొగరహిత జిల్లాగా విశాఖను ప్రకటించడం జరిగిందన్నారు.




ఆకర్షణీయ నగరంగా విశాఖను అభివృద్ధి పర్చేందుకు రూ.2,821.56 కోట్ల వ్యయంతో చేపట్టిన 68 స్మార్టు సిటీ ప్రాజక్టుల్లో రూ.262.33 కోట్లు వెచ్చించి 22 ప్రాజక్టులు పూర్తి చేయడం జరిగిందన్నారు. మరో 20 ప్రాజక్టులు ప్రగతిలోను, మరో 15 ప్రాజక్టులు టెండర్ల ప్రక్రియ దశలోను ఉన్నాయన్నారు. ట్రాఫిక్ సమస్యల్ని అధిగమించేందుకు ఎన్.ఎ.డీ జంక్షన్ లో 150 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టబడిన ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు ఈ ఏడాది నవంబరు కల్లా పూర్తి కానున్నాయన్నారు.

నిరు పేదలు, దినసరి కూలీలు, కార్మికులకు కేవలం రూ.15/- లకే మూడు పూట్లా కడుపునిండా రుచి, శుచికరమైన ఆహారాన్ని అందజేయాలనే ఉద్దేశ్యంతో జి.వి.ఎం.సి. పరిధిలో 25 అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేయడం జరిగిందని, మరో 11 అన్న క్యాంటీన్లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయన్నారు.



రూ.100 కోట్ల పెట్టుబడులతో 2 లక్షల చ.అ. విస్తీర్ణం గల మిలీనియం టవర్ సిద్ధమైందన్నారు. ఫిన్ టెక్ వేలీలో కాండ్యుయంట్, ఫ్రాంక్లిన్ టెంప్లేటన్, ఇన్నోవా సొల్యూషన్స్, అమేజర్ టెక్నాలజీ, డబ్ల్యు.ఎన్.ఎస్., పాత్రా బి.పి.ఓ., సిరియం సిస్టమ్, మౌరీ టెక్ ఐ.టి.కం పెనీల ఆపరేషన్ ప్రారంభించాయన్నారు.

రూ.163.50 కోట్లతో అరకు ఎకో టూరిజం, రూ.20 కోట్లతో బుద్దిస్టు సర్క్యూట్ అభివృద్ధి పనులు, రూ.7.32 కోట్లతో రుషికొండలో బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ పనులు పురోగతిలో నున్నాయన్నారు. రూ.7.70 కోట్లతో మధురవాడలో చేపట్టిన పల్లె-ఈథినక్ ఆర్ట్సు హ్యాండీక్రాఫ్టు గ్రామం అభివృద్ధి పనులు ప్రగతిలోనున్నాయన్నారు.

జనవరి 2 నుండి 11తేదీ వరకూ 6వ విడత జన్మభూమి కార్యక్రమాన్ని జిల్లాలోని 916 గ్రామ పంచాయితీలు, 189 వార్డుల్లో విజవయవంతంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 925 గ్రామ పంచాయితీలు మరియు 189 వార్డుల అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి విడుదల చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అందిన 44 వేల 169 వినతుల్లో ఆర్థికేతర వినతులను చాలా వరకు పరిష్కరించాం, మిగిలిన వినతులను త్వరలో పరిష్కరించనున్నామన్నారు.



మూడు విడతల్లో నిర్వహించిన మెగా గ్రౌండింగ్ మేళాల్లో భాగంగా రూ.322.79 కోట్ల విలువైన యూనిట్లను 25 వేల 543 మందికి లబ్ది చేకూర్చే విధంగా గ్రౌండ్ చేయడం జరిగిందన్నారు. మరో మెగా గ్రౌండింగ్ మేళాను ఈ నెల 29 నిర్వహించేందుకు రంగం సిద్ధం చేస్తున్నామన్నారు.

చేతి వృత్తుల వారికి 90 శాతం రాయితీ పై రూ.5.94 కోట్ల విలువైన ఆధునిక పనిముట్లను 33 వేల 962 మంది లబ్దిదారులకు మంజూరు చేశామన్నారు.

వివిధ కార్పొరేషన్ల ద్వారా 75 వేల మంది లబ్దిదారులకు రూ.703.13 కోట్ల మేర ఆర్థిక సహాయం అందజేశామన్నారు. చంద్రన్న భీమా పథకం ద్వారా 17,987 మంది లబ్దిదారులకు రూ.190.63 కోట్ల మేర పరిహారం చెల్లించామన్నారు. చంద్రన్న పెళ్లికానుక క్రింద రూ.9.58 కోట్లు పంపిణీ చేయగా, ముఖ్యమంత్రి యువ నేస్తం పథకం క్రింద 33,624 నిరుద్యోగులకు ప్రతి నెలా రూ.3.36కోట్ల భృతి చెల్లించడం జరుగుచున్నదన్నారు. ఎన్.టి.ఆర్.భరోసా పింఛను పథకం క్రింద ప్రతి నెల 3.81 లక్షల మందికి రూ.42.53 కోట్లు పంపిణీ చేస్తున్నామన్నారు.






గిరిజనుల అటవీ హక్కుల చట్టం క్రింద సుమారు లక్షా 57 వేల 269 ఎకరాల అటవీ భూమిపై హక్కలను కల్పిస్తూ 38 వేల 358 పట్టాలను జారీ చేయడం జరిగిందన్నారు. రూ.526.16 కోట్ల విలువైన కాఫీ ప్రాజక్టు అమల్లో భాగంగా ఇప్పటి వరకూ రూ.101.09 కోట్లు వెచ్చించి సుమారు 32 వేల ఎకరాల్లో కాఫీ తోట పెంపకం, 45 వేల ఎకరాల్లో పాత కాఫీ తోటల పునరుద్ధరణ మరియు 60 వేల ఎకరాల్లో నీడతోటలు పెంపకం పనులు పూర్తి చేయడమైందన్నారు. మరో 10 వేల ఎకరాల్లో కాఫీ తోటల పెంపకం, మరో 15 వేల ఎకరాల్లో నీడతోటల పెంపకం పనులు ప్రగతిలోనున్నాయన్నారు. ఆర్గానిక్ సర్టిఫికేట్ ను పొంది అరుకు కాఫీకి అంతర్జాతీయ ఖ్యాతిని తేవాలనే ప్రయత్నాలు పురోగతిలోనున్నాయన్నారు.



అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు :

ఈ వేడుకలలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. నగరంలోని పలు పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థి బృందాలు ప్రదర్శించిన ఈ కార్యక్రమాలు అందరినీ అలరించాయి. పెన్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించి స్వాగతం-స్వాగతం అనే నృత్య ప్రదర్శనతో ప్రారంభమైన ఈ సాంస్కృతిక కార్యక్రమాలు జిల్లా యోగా అసోషియేషన్ విద్యార్థుల యోగా ప్రదర్శనతో ముగిసాయి. జ్ఞానాపురానికి చెందిన సేకెడ్ హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన వందేమాతరం బృంద నృత్యం, సబ్బవరం కె.జి.బి.వి.విద్యార్థులు ప్రదర్శించిన చెక్ దే ఇండియా బృంద నృత్యం, మధురవాడ విజయం హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన మనదేశం-భారతదేశం బృంద న్యత్యం, చంద్రంపాలెం జడ్.పి. హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన బాపూజీ అన్నమాట-భావితరపు పూలబాట బృంద నృత్యం, పరవాడ సంస్కృతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించి వందేమాతరం బృంద నృత్యం సందర్శకులను అలరించాయి.




ప్రథమ బహుమతి పొందిన
జి.వి.ఎం.సి. శకటం

ప్రభుత్వ పథకాలపై వివిధ శాఖలు ప్రదర్శించిన శకటాలు ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జి.వి.ఎం.సి., వి.ఎం.ఆర్.డి.ఏ., డి.ఆర్.డి.ఏ., డ్వామా, వైద్య, ఆరోగ్య, పశుసంవర్థక, వ్యవసాయ, ఎ.పి.హౌసింగ్ స్టేట్ కార్పొరేషన్, సాంఘిక సంక్షేమం, బి.సి., ఎస్.సి., కార్పొరేషన్, స్త్రీ, శిశు సంక్షేమం, సర్వశిక్షా అభియాన్ మరియు రెవిన్యూ శాఖలు అమలుచేస్తున్న ప్రధాన కార్యక్రమాలు, పథకాలను ప్రతిభింభించే విధంగా రూపొందించిన శకటాలు సందర్శకులను విశేషంగా ఆకర్షించాయి. జి.వి.ఎం.సి. ప్రథమ బహుమతిని, వి.ఎం.ఆర్.డి.ఏ. ద్వితీయ బహుమతిని, డి.ఆర్.డి.ఏ. తృతీయ బహుమతిని కైవసం చేసుకోగా, పశుసంవర్థక శాఖ శకటం నాల్గవ స్థానంలోనూ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ శకటం ఐదో స్థానంలో నిలిచాయి.



ఉత్తమ సేవలకు పురస్కారాలుః

జిల్లాలో పలు శాఖలలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బందితో పాటు ప్రభుత్వేతర సంస్థలు, సమాజ సేవకులకు జిల్లా కలక్టర్ కె.భాస్కర్ ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. జిల్లా రెవిన్యూ అధికారి సి.చంద్ర శేఖర్ రెడ్డి , జాయింట్ కలెక్టర్-2 డా.ఎ.శిరి, ఏ.పి.ఐ.ఐ.సి. జోనల్ మేనేజర్ వి.నాగేశ్వరరావు, వ్యవసాయ మర్కెటింగ్ శాఖ ఉప సంచాలకులు పి.వి.సుతాకర్ తదితరులతో పాటు రెవిన్యూ, వ్యవసాయం , జి.వి.ఎం.సి., వుడా, వాణిజ్య పన్నులు, ఐ.టి.డి.ఎ., పోలీస్ తదితర శాఖలలో పనిచేస్తూ మంచి ప్రతిభ కనబర్చిన 402 మందికి జిల్లా కలెక్టర్ ప్రతిభా పురస్కారాలను అందజేశారు

రూ.585.14 కోట్ల ఆస్తుల పంపిణీ

ఈ వేడుకలలో భాగంగా జిల్లాలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ పథకాల ద్వారా పలువురు లబ్దిదారులకు రూ.585.14 కోట్ల మేర ఆస్తులను 24 వేల 901 మందికి లబ్ది చేకూర్చే విధంగా జిల్లా కలెక్టర్ కె.భాస్కర్ పంపిణీ చేశారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా 23 వేల 915 మందికి లబ్ది చేకూర్చే విధంగా రూ.581 కోట్లు, బి.సి.కార్పొరేషన్ ద్వారా 916 మంది లబ్దిదారులకు 1.77 కోట్లు, ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా 38 మంది లబ్దిదారులకు రూ.2.16 కోట్లు, వికలాంగ సంక్షేమ శాఖ ద్వారా 25 మంది లబ్దిదారులకు రూ.0.015 కోట్లు, వ్యవసాయ శాఖ ద్వారా నలుగురు లబ్దిదారులకు రూ.0.06 కోట్లు మరియు మైనారిటీ ఫైనాన్సు కార్పొరేషన్ ద్వారా ముగ్గురుకి రూ.0.13 కోట్ల విలువైన ఆస్తులను కలెక్టర్ పంపిణీ చేశారు.





## పివిఎస్ హెల్పింగ్ హేండ్స్ ఆధ్వర్యంలో
# మెగా రక్తదాన శిబిరం



మల్కాపురం : జీవీఎంసీ శ్రీహరిపురం మైదానంలో పివిఎస్ హెల్పింగ్ హేండ్స్ వ్యవస్థాపకుడు డాక్టర్ పివి సురేష్ గణతంత్ర్య దినోత్సవాన్ని, పివిఎస్ హెల్పింగ్ హేండ్స్ 3వ వార్షికోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ కింజరాపు ప్రభాకర్ ముఖ్య అతిధిగా పాల్గోన్నారు. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించి అనంతరం పలువురు దాతలు స్వచ్ఛంధంగా రక్తదాన కార్యక్రమంలో పాల్గోన్నారు. ఈ సందర్భంగా పివి సురేష్ మాట్లాడుతూ సేవ చేయ్యడం కోసమే తప్ప అవార్డులు, రికార్డుల కోసం కాదని, నేడు ఎంతో మంది సరైన సమయంలో రక్తం అందక చనిపోతున్నారని అటువంటి వారి కోసం రక్తదాన శిబిరాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంజీవని బ్లడ్ బ్యాంక్, రోటరీ బ్లడ్ బ్యాంక్, ఎన్టీఆర్ ఫౌండేషన్, కేజీహెచ్, లైఫ్‌షేర్ ఫౌండేషన్ సహకారంతో ఎంతో మంది రక్తదాతలు వచ్చి కార్యక్రమంలో పాల్గోని గత రాకార్డు ను తిరగరాస్తూ 862 యూనిట్ల బ్లడ్ వచ్చిందని అన్నారు. ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కడం చాలా గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గోన్న రక్తదాతలకు సర్టిఫికెట్లను, జ్ఞాపికలను అందజేవారు. ఈ కార్యక్రమంలో మల్కాపురం ఎస్ఐ భాస్కరరావు, ట్రాఫిక్ ఎస్ఐ సన్యాసిరావు, ఎండీ నాని, సుమన, ఆశోక్‌కుమార్‌యాదవ్, పివిఓస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో భారీ అగ్ని ప్రమాదం



విశాఖపట్నం: విశాఖలో శనివారం రాత్రి భారీ అగ్ని ప్రమాదం జరిగింది. విశాఖపట్నం సెంట్రల్‌జైలు ఎదురుగా డివైడర్‌పై ఉన్న భూగర్భ పైపులకు నిప్పు అంటుకుని ప్రమాదం సంభవించింది. డివైడర్‌పై 300 మీటర్ల మేర వ్యాపించిన మంటలు ఎగసిపడుతున్నాయి. ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలార్పేందుకు ప్రయత్నిస్తున్నారు.

## దక్షిణాఫ్రికా అధ్యక్షుడితో రాహుల్ భేటీ

దిల్లీ : దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసాతో కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌లు భేటీ అయ్యారు. ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న సిరిల్ రామఫోసా తమ దేశానికి రావాల్సిందిగా కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీని ఆహ్వానించినట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా ఇరుపార్టీలు శతాబ్దాలనాటి చారిత్రక విషయాల గురించి చర్చించినట్లు తెలిసింది. రాహుల్, రామఫోసాలు ఇరుపార్టీల విధివిధానాలు, ప్రాంతీయ, అంతర్జాతీయ సమస్యలపై చర్చించారని సమాచారం. ఈ సమావేశంలో దక్షిణాఫ్రికా అధ్యక్షుడు రామఫోసా మాట్లాడుతూ వర్ణవివక్షకు వ్యతిరేకంగా భారత్ పోరాడిన తీరును ప్రశంసించినట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఇరు పార్టీల మధ్య సోదరభావం పెంపొందించుకుంటూ ద్వైపాక్షికంగా ముందుకు సాగనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. రెండు రోజుల పర్యటన నిమిత్తం దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా శుక్రవారం భారత్ వచ్చారు.

# 30న పేడాడ ప్రమాణ స్వీకారోత్సవం



విశాఖపట్నం : రాష్ట్ర కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా పేడాడ రమణికుమారి నియమితులైన సందర్భంగా శనివారం నగర కాంగ్రెస్ కార్యాలయంలో నగర మహిళా కాంగ్రెస్ కార్యవర్గం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నగరం నుండి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పేడాడ రమణికుమారి నియమితులవడం హర్షణీయమని, ఆమె నాయకత్వంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్రంలో మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నెల 30 విజయవాడలో ఉన్న పీసీసీ కార్యాలయంలో ప్రమాణస్వీకారోత్వసం సందర్భంగా రాష్ట్ర ఇన్‌చార్జి, కేరళా మాజీ ముఖ్యమంత్రి ఉమెన్ చాంది, పీసీసీ అధ్యక్షులు రఘువీరారెడ్డి, రాజ్యసభ సభ్యులు టి సుబ్బరామిరెడ్డి, కేవీపీ రామచంద్రరావు, పీసీసీ ప్రధాన కార్యదర్శి, విశాఖ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ద్రోణంరాజు శ్రీనివాసరావు, తదితర రాష్ట్ర నాయకులు, ఇతర అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు పాల్గొంటారు.

ప్రమాణ స్వీకారోత్సవం రోజున నగరం నుండి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ కార్యవర్గం ఆమెను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు వజ్రపు లెవ్యా, నొల్లు వరలక్ష్మి, కన్నతల్లి, పర్వీన్‌ఖాన్, రజియాబేగం, ఉదయ గౌరి, మౌనికారెడ్డి, బోదల లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.





విశాఖ స్టీల్ ప్లాంట్‌లో గణతంద్ర వేడుకల్లో భాగంగా ప్రసంగిస్తున్న ఉక్కు సీఎండి పి.కె. రథ్ 70వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా విన్యాసాలు నిర్వహిస్తున్న బృందం

## మైనస్ 30 డిగ్రీల వద్ద జాతీయ జెండా రెపరెప



దిల్లీ: మంచు కొండలు నీలాకాశాన్ని తాకుతున్నాయా అన్నట్లు ఉండే ప్రాంతంలో జాతీయ పతాకం రెపరెపలాడింది. మైనస్ 30 డిగ్రీల అతి శీతల పరిస్థితుల్లో ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీసు(ఐటీబీపీ)లు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను రెపరెపలాడించారు. లఢక్ ప్రాంతంలో 18,000 అడుగుల ఎత్తులో తెల్లని దుస్తులు ధరించిన భారత జవాన్లు జెండా ఎగరేశారు.

ముందు ఒక సైనికుడు జెండాను ఎగరేయగా, వెనుక 13 మంది వరుసలో నిల్చొని జెండాకు అభివాదం చేశారు. తరవాత భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ హిమగిరుల్లో జాతీయతను చాటారు. దేశవ్యాప్తంగా రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజును పురస్కరించుకొని 1950, జనవరి 26 నుంచి భారత్ గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహిస్తోంది.

## రాజకీయాన్ని వారసత్వంగా కాదు..
# బాద్యతగా భావిస్తా
### గీతం యునివర్శిటి అద్యక్షుడు శ్రీభరత్



విశాఖ సిటీః అందరి ఆలోచనలు స్వీకరిస్తూ ప్రజల సహాకారంతో విశాఖ అభివృద్ధికి కృషి చేస్తానని గీతం యునివర్శిటి అద్యక్షుడు ముతుకుమిల్లి శ్రీభరత్ తెలిపారు. విశాఖ నోవాటెల్‌లో యువ వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గోన్నారు. తాను ప్రజా జీవితంలోకి ఇష్టంతోనే వస్తున్నానని స్పష్టం చేసారు.. చిన్నతనం నుండి తాను రాజకీయవాతారణం మధ్యే పెరగానని తన తాతయ్య ఎంవివిఎస్ మూర్తి ప్రభావం తనమీద ఉంటుందన్నారు.. రాజకీయాలను వారసత్వంగా కాకుండా భాద్యతగా భావిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. విదేశాల్లో విద్యావ్యవస్థ పనితీరుతో పాటు తాను నిర్వహించిన పరిశ్రమల విశేషాలను ఆయన ఈసందర్భంగా యువ పారిశ్రామిక వేత్తలకు వివరించారు. సమాజం పట్ల యువ వ్యాపార వేత్తలు మరింత బాద్యతగా వ్యవహారించాల్సి ఉందన్న ఆయన ఆదిశగా నూతన ఆవిష్కరణలు పట్ల అవగాహన వ్యాపార అబివృద్ధికి అవసరమైన ప్రణాళికలతో ముందుకుసాగాలన్నారు. యువ వ్యాపారవేత్తల ఆలోచనలు పంచుకునేందుక గీతం విద్యాసంస్థలు ఎప్పుడూ సిద్దంగానే ఉంటాయని తెలిపారు. యువ పారిశ్రామిక వేత్తలు బాద్యతగా వ్యవహారిస్తే సమాజానికి మరింత మేలు జరుగుతుందన్నారు.. విశాఖలో వచ్చే పదేళ్లలో మరింత వేగంగా పారిశ్రామిక అభివృద్ధి జరిగుతుందని వాటి ఫలాలు అందరికి అందేలా కృషి చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గోన్న శ్రావణ్ షిపింగ్ సర్వీసెస్ ప్రవెట్ లిమిటెడ్ ఎండి. సాంబశివరావు మాట్లాడుతు ప్రజా జీవితంలోకి వస్తున్న శ్రీభరత్ కు అభినందనలు తెలిపారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహాజమని వాటిని స్వీకరించేందుక సిద్దంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా దివంగత నేత ఎం,వి,విఎస్ మూర్తితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. కోత్త అవకాశాలను అందిపుచ్చుకునేందుకు వస్తున్న యువపారిశ్రామిక వేత్తలు ప్రభుత్వం అమలు చేస్తున్న విదానాలను పరిశీలించాలని వాటిలో లోటు పాట్లు ఉంటే ప్రజాప్రతినిదుల వద్దకు తీసుకువెళ్లడం ద్వారానే వాటికి పరిష్కారం లబిస్తుందన్నారు..

యువ వ్యాపారవేత్తలు, గూడపాటి వినయ్, ఉదయ్, స్వరూప్, జగన్ ఆదర్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో నగరంలో 300 మంది యువ వ్యాపారవేత్తలతో పాటు ఫ్లూయింట్ గ్రిడ్ సాఫ్ట్ వేర్ కంపెని ఎండి జి మురళీ క్రిష్ణ. సింబయాసిస్ సాఫ్ట్ వేర్ సంస్థ నిర్వాహాకులు నరేష్, సన్ హాటల్ మెనెజ్ మెంట్ విద్యాసంస్థల నిర్వాహాకులు జాస్తీ శ్రీకారంత్ పాల్గోని యువ వ్యాపారవెత్తలకు సూచనలు సలహాలు అందించారు.

### రెండో వన్డేలో టీమిండియా ఘన విజయం

మౌంట్ మాంగనుయ్: భారత్-న్యూజిలాండ్‌ల మధ్య జరిగిన రెండో వన్డేలో టీమిండియా ఘన విజయం సాధించింది. కోహ్లీసేన నిర్దేశించిన 325 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడంలో కివీస్ తడబడింది. తొలి సగంలో బ్యాట్స్‌మెన్, తర్వాత బౌలర్లు రాణించడంతో కోహ్లీసేనకు సునాయాస విజయం దక్కింది. కుల్‌దీప్ యాదవ్, చాహల్, భువి చెలరేగి ఆడిన వేళ కివీస్ 234 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో టీమిండియా ఐదు వన్డేల సిరీస్‌లో 2-0 ఆధిక్యంలో నిలిచింది.

325 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్‌ను టీమిండియా బౌలర్లు ఆటాడుకున్నారు. ఏ దశలోనూ వారిని క్రీజులో కుదురుకోనివ్వలేదు.

### ఇండోనేషియా మాస్టర్స్ ఫైనల్లో సైనా



జకార్త: ఇండోనేషియా మాస్టర్స్ టోర్నీలో భారత స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. శనివారం జరిగిన సెమీఫైనల్‌లో చైనా క్రీడాకారిణి హి బింగ్జియావొపై సైనా 18-21, 21-12, 21-18తో విజయం సాధించింది.

58 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో బింగ్జియావొతో సైనా హోరాహోరీగా తలపడింది. తొలి గేమ్‌ను తృటిలో చేజార్చుకున్న సైనా.. రెండో గేమ్‌లో పట్టుసాధించింది. 21-12తో రెండో గేమ్ గెలిచి పాయింట్లను సమం చేసింది. ఇక గెలుపును నిర్ణయించే మూడో గేమ్ హోరాహోరీగా సాగింది. చివరకు 21-18తో సైనా విజయం సాధించి ఫైనల్‌కు చేరింది.

మరో సెమీఫైనల్‌లో కరోలినా మారీన్(స్పెయిన్), చెన్ యుఫెయ్(చైనా) తలపడుతున్నారు. ఈ గేమ్‌లో గెలిచిన క్రీడాకారిణితో సైనా ఫైనల్‌లో ఆడనుంది.

# కేసీఆర్, కేటీఆర్‌తో ప్రత్యేకంగా మాట్లాడిన పవన్



హైదరాబాద్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రాజ్‌భవన్‌లో ఏర్పాటు చేసిన ఎట్ హోం కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాల్లోని పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈసందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌తో జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ప్రత్యేకంగా మాట్లాడారు. ఇది రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేకెత్తించింది. ఫెడరల్ ఫ్రంట్‌కు మద్దతివ్వాలని కేటీఆర్ ఇటీవల జగన్‌ను కలిసి మద్దతు కోరారు. దీంతో తెరాస.. వైకాపా ఒక్కటయ్యాయని తెదేపా విమర్శించింది. తెరాస.. వైకాపా కలయికను జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా తప్పు బట్టారు.

**సంక్రాంతి పండుగ సందర్భంగా తెనాలి వెళ్లిన పవన్...**

పెదరావూరు సభలో కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ... తెరాసను దెబ్బతీసేందుకు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రయత్నించారు. వైఎస్ జగన్ వరంగల్ జిల్లా పర్యటనకు వెళ్లినప్పుడు తెరాస నేతలు అడ్డుకున్నారు. తెలంగాణలో జగన్‌ను అడుగుపెట్ట నీయబోమని ప్రకటించిన నేతలే ఇప్పుడు ఆయనకు సపోర్టు చేస్తున్నారన్నారు.






VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com